ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. BVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones 74212, 7434

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 195

విజయవాడ, జనవరి 17, 1975 శుక్రవారం

6 పేజీలు
25 పైసలు

121812

"యాంత్రిక మాత"

న్యూఢిల్లీ, జనవరి 16 — అకాల జననాలవలన పెక్కు అనర్థాలు వాటిల్లుతాయి. ముఖ్యంగా శారీరక, మానసిక అభివృద్ధి కుంటువడుతుంది. ఈ రుగ్మత నివారణకు ఒక అమెరికన్ డాక్టర్ "యాంత్రిక మాత"ను సృష్టించారు. తల్లి గర్భంలోవుండే పరిస్థితిని కృత్రిమంగా సృష్టిస్తారు.

శ్రీ హనుమాన్ కో-ఆపరేటివ్ షుగర్స్ లి.,
హనుమాన్ జంక్షన్ (కృష్ణాజిల్లా)
ముఖ్యమంత్రి సందర్శన
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ జలగం వెంగళరావు గారు 20-1-75 సోమవారం ఉ॥ 9-00 గంటలకు మా ఆఫీసు దర్శించెదరు. సభ్యులు, శ్రేయోభిలాషులు విచ్చేసి ఎన్నికల ప్రార్థన ఇట్లు,
యం. ఆర్. అప్పారావు,
చైర్మన్.

బొంబాయి, కలకత్తాలతోసహా మొత్తం ప్రధానమైన రేవులలో కార్మికుల సమ్మె

లోకం తీరు

"మహాసభలు అని ప్రపంచంలో జనాభా అంతా, మనపూరు వచ్చేస్తే, కిలోబియ్యం నాలుగు రూపాయలు కావడం ఖాయం."

ఎగుమతి, దిగుమతి కార్యకలాపాల స్తంభన

న్యూఢిల్లీ, జనవరి 16 — దేశవ్యాప్తంగా రేవు, డాక్ పనివారు ప్రారంభించిన సమ్మెతో గురువారంనాడు అన్ని ప్రధాన రేవులలోను కార్యకలాపాలు స్తంభించిపోయాయి. పనిహారేళ్ళలో రేవు కార్మికులు డాక్ పనివారలు పాల్గొంటారని అంచనా. సమ్మె చేయడం ఇదే ప్రథమం.

100 రూపాయల కనుపుతిత్యం చెల్లింపుతో సహా కార్మికుల వివిధ కోర్కెలపై ఢిల్లీలో ఉన్నత సాయి చర్చలు జరుగుతున్న సమయంలోనే, బుధవారం అర్ధరాత్రి నుంచి కొన్ని రేవులలో సమ్మె ప్రారంభమయింది.

కలకత్తా, మార్మగోవా, కొచ్చిన్ రేవులలోని కార్మికులు అర్ధరాత్రి నుంచి పనికి విరమించేయగా, బొంబాయి, మద్రాసు రేవుల కార్మికులు గురువారం ఉదయం నుంచి సమ్మె ప్రారంభించారు. పరదీప్ (ఒరిస్సా) కాండ్లా (గుజరాత్) కొత్తపట్నం రేవులలో సమ్మె పరిస్థితి గురించి ఇంకా వార్తలు అందలేదు.

చర్చలు విఫలం కావడంతో, డాక్ లేబర్ కార్మిక నాయకులు నేటి ఉదయం దేశంలోని వివిధ ప్రాంతాలకు బయలుదేరి వెళ్ళారు.

నేటి మధ్యాహ్నం కార్మిక నాయకులు బొంబాయిలో మాట్లాడుతూ, కాండ్లా, పరదీప్ రేవులలో పూర్తి సమ్మె జరిగినట్టు తమకు సమాచారం అందిందని చెప్పారు.

విశాఖపట్నంలో శుక్రవారంనుంచి సమ్మె

విశాఖపట్నంలో గురువారంనాడు సంక్రాంతి సందర్భంగా సెలవు అయినందున, శుక్రవారంనుంచి సమ్మె ప్రారంభం అవుతుందని కార్మికవర్గాలవారు చెప్పారు.

నిరవధికంగా జరిగే సమ్మెలో మొత్తం దేశంలోని రెండు లక్షలవరకుగల రేవు, డాక్ పనివారలు పాల్గొంటారని అంచనా. సమ్మె చేయడం ఇదే ప్రథమం.

బొంబాయిలో 30 వేల మందికి పైగా సమ్మె

బొంబాయిలో 30 వేల మందికిపైగా రేవు, డాక్ కార్మికులు నేటి ఉదయం ఎనిమిదిగంటల నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. వీరిలో ఆహారధాన్యం విభాగానికి చెందిన ఎడువేలమంది, పారిశుద్ధ్య విభాగానికి చెందిన 1500 మంది కూడా వున్నారు.

కలకత్తా రేవులో సమ్మె

కలకత్తా రేవులో నిన్న అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె ప్రారంభమయింది. కలకత్తా రేవులో 40 వేల మంది రేవు కార్మికులు, 16 వేల మంది డాక్ పనివారలు వున్నారు.

ఆహార ధాన్యాలు, ఎరువులతో సహా 49 నౌకలు రేవులో నిలిచివున్నట్లు కమిషనరు శ్రీ పి. సి. మిత్తర్ చెప్పారు.

మద్రాసు రేవులో 25 వేల మంది సమ్మె

మద్రాసు రేవులో వివిధ విభాగాలలో పని చేస్తున్న 25 వేల మంది కార్మికులు నేటి ఉదయం ఆరు గంటలకు సమ్మె ప్రారంభించడంతో కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయినట్లు కార్మిక ప్రతినిధులు చెప్పారు.

హార్బరు వెలుపల రెండు ఆహార పదార్థాల నౌకలు రెండు ఎరువుల నౌకలతో సహా పది నౌకలు వేచి వున్నాయి.

మంగుళూరు రేవులో సమ్మె విఫలం

క్రిందటి నిరాహారంనాడు ప్రధాని ప్రారంభించిన దేశంలోని తొమ్మిదవ ప్రధానరేవు మంగుళూరులో ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలు మామూలుగానే సాగుతున్నట్టు అధికారులు చెప్పారు. ఈ రేవులో 600 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

కొచ్చిన్ రేవులో

కొచ్చిన్ రేవులో అర్ధరాత్రి కాగానే, కార్మికులు తమ పనులు విరమించి బయటకు వెళ్ళిపోయారు.

ఢిల్లీ చర్చల వైఫల్యం

ఢిల్లీ చర్చలలో పాల్గొన్న మూడు కార్మిక సంఘాలు, హెచ్.ఎం.ఎస్. ఎ.ఐ.టి.యు.సి., ఐ.ఎన్.టి.యు.సి. ప్రతినిధుల నాయకుడైన మంత్రి చేసిన ప్రతిపాదనలు తమకు ఆమోదయోగ్యంగా లేవని ప్రకటించారు.

1974 సంవత్సరానికి మొత్తంమీద 25 రూపాయలు, 60 రూపాయల కాత్కాలిక సహాయం యివ్వడానికి ప్రభుత్వం చర్చల సందర్భంగా తన సంసిద్ధతను వ్యక్తం చేసింది.

మంగుళూరు కొత్త రేవుకు ప్రధాని ఇందిరా గాంధి శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం. కేంద్ర మంత్రులు శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ టి. ఎ. పాయ్‌లను ఫొటోలో చూడవచ్చు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిగ్రీల గుర్తింపు

ఉన్నతాధికార బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 16 — విద్యార్హతల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం ఉన్నతాధికార బోర్డును ఏర్పాటుచేసింది.

ఈ బోర్డుకు కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ శ్రీ ఎ. ఆర్. కిద్వాయ్ అధ్యక్షుడుగా వుంటారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో భారత, విదేశీ విశ్వవిద్యాలయాల డిగ్రీలు, డిప్లొమాలు, ప్రైవేట్ సంస్థల డిగ్రీలు (వైద్య, విద్య మినహా) గుర్తింపుకు ఈ బోర్డును ఏర్పాటు చేశారు.

ప్రగతి శీలశక్తుల ఐక్యసంఘటన

హజారీబాగ్, జనవరి 16 — ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా వున్న పెట్టుబడిదారీ, అభివృద్ధి నిరోధక శక్తులతో పోరాటానికి నిజమైన అవిభాజ్య, ప్రజాస్వామ్య ప్రగతిశీల శక్తుల ఐక్యసంఘటన అవసరమని కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే అన్నారు.

బీహార్ సి. పి. ఐ. పదవ మహాసభలో ఆయన ప్రసంగిస్తూ, ఈ అంశంపై విజయవాడ మహాసభలో ఒక నిర్ణయం గైకొనడం జరగగలదని అన్నారు.

అభివృద్ధి నిరోధక శక్తులతో పోరాటానికి ప్రగతిశీల కాంగ్రెసుపార్టీ సభ్యులు తమతో చేతులు కలపవలసిందిగా కోరుతున్నామని అన్నారు.

1975-76 ప్రణాళికపై 23న కేంద్రంతో చర్చలు

హైదరాబాద్, జనవరి 16 — ఆంధ్రప్రదేశ్ 1975-76 వ సంవత్సరం ప్రణాళికపై ఈ నెల 23 వ తేదీన ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి మధ్య మంత్రుల స్థాయిలో సంప్రతింపులు జరుగుతాయి.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రాష్ట్ర ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు. ప్రతినిధివర్గంలో ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి, ప్రణాళిక శాఖ కార్యదర్శి శ్రీ వి. పి. ఆర్. కేశవ్. ముఖ్యమంత్రి సెక్రటరీ, జనరల్ అడిషనిస్ట్రేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ శ్రీ. కృష్ణస్వామి ఆ ప్రతినిధివర్గంలో వుంటారు.

ఇంతకుముందు అధికార స్థాయిలో జరిగిన చర్చలలో రాష్ట్ర వార్షిక ప్రణాళికపై పెట్టుబడి 145 కోట్ల 19 లక్షలు వుండాలని నిర్ణయం జరిగింది. అయితే రాష్ట్రప్రభుత్వం అయిదు చేసిన సూచనయిదా ప్రకారం పెట్టుబడి 189 కోట్ల 94 లక్షలు.

ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి అభిప్రాయంలో 1975-76 ప్రణాళికలో పెంచిన పెట్టుబడి అంతా ఇరిగేషన్, విద్యుత్ రంగాల అభివృద్ధికై చేయవలసిన కృషి దృష్ట్యా ఆయా రంగాలపైన వ్యయం చేయదలచినట్టు తెలుస్తున్నది.

ఈ సంవత్సరంలోలాగనే ప్రణాళిక సంవత్సరంలో కూడా కేంద్రం సహాయం 48 కోట్ల 75 లక్షల వరకు వుంటుంది.

1975-76 ప్రణాళికకు అవసరమైన వనరులు ప్రణాళికా సంఘం 131 కోట్ల 36 లక్షలని అంచనా వేసింది.

వార్షిక ప్రణాళిక పెట్టుబడి 145 కోట్ల 19 లక్షలు వుండేటట్లయితే 14 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయాన్ని చూసుకొనవలసి వుందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

25 నుంచి రాష్ట్ర గవర్నర్ బాధ్యతలు

శ్రీ ఓబుల్ రెడ్డిచే స్వీకరణ

హైదరాబాద్, జనవరి 16 — గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ ఈ నెల 25వ తేదీన పదవీ విరమణ చేస్తున్న దృష్ట్యా గవర్నర్ బాధ్యతలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్. ఓబుల్ రెడ్డి స్వీకరించగలరని నేటి రాత్రి ఇక్కడ తెలియవచ్చింది.

హైకోర్టులో జూనియర్ న్యాయమూర్తి ఎ. సాంబశివరావు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి బాధ్యతలు నిర్వహిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రభృతులు శ్రీ దేశాయ్‌ని నేడు రాజభవన్‌లో కలుసుకొన్నారు.

ఆర్. టి. సి. లో అగ్ని ప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — ఇటీవల ఇక్కడి ఆర్. టి. సి. వైర్ రీ క్రేడింగ్ వర్క్‌షాపులో అగ్నిప్రమాదంపై ప్రత్యేక దర్యాప్తు జరుపవలసిందిగా జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ ఆదేశించారు.

దర్యాప్తు బాధ్యతను డి. ఐ. డి. (ఇంజినీరింగ్) శ్రీ శ్రీనివాసన్, నగర డిప్యూటీ కమిషనర్ (ట్రైనింగ్) శ్రీ రామచంద్రారెడ్డి చేపట్టారు.

నష్టాన్ని గురించి పరిశీలించి అంచనాలు కోసం డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ శేషగిరిరావుతో సహా, స్టోర్సు చెందిన సీనియర్ అధికారులతో ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు శ్రీ అజిత్ సింగ్ చెప్పారు.

మొన్నరాత్రి పోలీసుల సహాయంతో వైర్ రీల్స్ షాపులపై దాడిచేసి మూడు వేల పాల వైర్లను స్వాధీనపరచుకున్నట్టు అయన వెల్లడించారు.

ఈ మధ్య ఆర్. టి. సి. పేలింపాటలో కొన్నవో. ఆర్. టి. సి. స్టోర్సులనుంచి దొంగిలించినవో అనుమానమే విమిత్తం ఈ చర్య గైకొన్నామన్నారు.

ప్రమాదం జరిగిన రోజున వైర్ డ్యూటీలో వున్న 18 మంది కార్మికులు, సూపర్ వైజర్లను వివరాలు నిమిత్తం విచారించినట్టు అయన తెలిపారు.

ఆర్. టి. సి. లో రాధా హత్య కేసులో మరొక ఆర్గురు ముదాయిల లొంగుబాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 16 — వంగవీటి రాధా హత్య కేసుకు సంబంధించిన మరొక ఆరుగురు ముద్దాయిలు అయిదవ జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మెజిస్ట్రేటు ఎదుట నేడు లొంగిపోయారు.

వారి పేర్లు: షేక్ ఖాసిం, రోడ్డు వర్కరు రామారావు, కటుల ఎను, చిరంజీవి, గోపాలంసన్, కోప్పుల సూర్యారావు.

ఈ కేసులో మొత్తం 40 మంది ముద్దాయిలలో ఇంతవరకు 30 మంది అరెస్టు అయ్యారు. కేసు విచారణ జనవరి 21 వ తేదీ వాయిదా పడింది.

పంచిపెట్టిన పట్టాలను తిరిగి తీసుకున్న సంఘటన

నిజామాబాద్ జిల్లాలో అధికారుల చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాద్, జనవరి 16 — పేద రైతులకు భూముల పట్టాలు పంచిపెట్టి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇక్కడినుంచి వెళ్ళిపోగానే తిరిగి వాటిని రెవిన్యూ అధికారులు తీసుకోవడంతో గత రాత్రి ఇక్కడ సంచలనం ఏర్పడింది.

మక్లూరు, వెల్మల్ గ్రామాలకు చెందిన సుమారు వందమంది పేద రైతులు గత అర్ధరాత్రి ఇక్కడ ఒక హోటల్ వద్దకు వచ్చి, లోపల భోజనం చేస్తున్న తమ పనికి అధ్యక్షుడు తదితరులు. రెవిన్యూ అధికారుల చర్యలకు తమకు సంజాయిషీ ఇవ్వాలని వత్తిడి చేశారు.

గత పది, పదిహేను రోజులుగా ఎన్నో కలలు కంటూ ఈనాడు తమ జీవితాలలో పండుగగా భావించి ఉదయంనుంచి ముఖ్యమంత్రి రాకకోసరు బహిరంగ సభస్థలంవద్ద వేచివుండగా, పట్టాపత్రాలు ఇచ్చి ముఖ్యమంత్రి వెళ్ళగానే గ్రామాధికారులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు వాటిని తిరిగి తీసుకున్నారని ఎంతో విధాన వదనాలతో వారు తెలియజేశారు.

నాయకులు పట్టాలు పంచివెళ్ళితే తిరిగి వాటిని పుచ్చుకుని లంగం ఇచ్చినవారికి రెవిన్యూ అధికారులు వాటిని తిరిగి ఇస్తున్నారని, ఇది జిల్లా పంచాయతీగా వస్తున్నదని మక్లూరు సర్పంచ్ శ్రీ ఎన్. వి. నారాయణ ఆరోపించారు.

రెవిన్యూ అధికారుల చర్యగురించి ఈ విలేకరి జిల్లా కలెక్టరు శ్రీ వెంటయ్యను వివరణ కోరగా, సర్టిఫికెట్లను ఈ రోజు ఉదయం ఆయా గ్రామాలకు వెళ్ళి రెవిన్యూ అధికారులు స్వయంగా ఎంచి పెట్టగలరని అన్నారు.

బహిరంగసభలో కొందరికి మాత్రమే లాంఛనంగా ఇవ్వడం జరుగుతుందని, అసలు ఎవరి ఏ పట్టా ఇచ్చారో దానిని వారికి పంచడం తర్వాత జరుగుతుందని శ్రీ వెంటయ్య వివరించారు.

అయితే, జిల్లాకలెక్టరుమరుకూడా రెవిన్యూ అధికారులు మభ్యపెట్టి తమ మామూళ్ళు వసూలు చేసుకుంటున్నారని శ్రీ నారాయణ ఆరోపించారు. బహిరంగసభకు అయిన ఖర్చు కూడా ఎట్టాలు దొరికే పేద రైతుల నెత్తినే వేస్తారని శ్రీ నారాయణ ఆరోపించారు.

అర్ధరాత్రి వేళ హోటల్‌లో వద్ద సంఘటనలు తగవని హోటల్‌లో మరికొందరు విలేకరులు ఆగ్రహంతో, నిరాశతో వున్న రైతులకు నచ్చజెప్పవలసి వచ్చింది.

లారీ ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

హైదరాబాద్, జనవరి 16 — నిన్న పూనా బెంగుళూరు జాతీయ రహదారిమీద ఇక్కడికి సుమారు 6 కిలోమీటర్లదూరంలోవున్న గంగనపల్లి వద్ద ఒకలారీ చెట్టును ఢీకొని రోడ్డు ప్రక్కన వున్న కాల్వలోకి పడిపోగా ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరి తొమ్మిదుగురు గాయపడ్డారు. లారీ డ్రైవరును అరెస్టు చేశారు.

బీహార్‌లో రాజకీయ పరిస్థితి

కాంగ్రెసుకు అనుకూలంగా వుందట

పాట్నా, జనవరి 16 — బీహార్‌లో రాజకీయ పరిస్థితి ఇంకా కాంగ్రెసుకు అనుకూలంగానే వున్నదని కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీమతి పురబి ముఖర్జీ నిన్నఅన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు దీక్షతో పార్టీ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నారని ఆమె అన్నారు.

శ్రీ గఫూర్ ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగిస్తారన్న వార్తపై వ్యాఖ్యానించడానికి విలేకరించారు.

సింగూర్‌వద్ద మంజీరా నదిపై రిజర్వాయర్

25 కోట్లతో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాద్, జనవరి 16 — మెదక్ జిల్లాలోని తక్కపల్ (గ్రామానికి సమీపంలో సింగూర్ వద్ద మంజీరానదిపై 25 కోట్ల రూపాయల వ్యయంతో రిజర్వాయర్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు పూర్తయినప్పుడు నిజామ్ సాగర్ ప్రాజెక్టుకు, రాజధానికి నీటి సరఫరా చేయగలుగుతుందని శ్రీ వెంగళరావు చెప్పారు.

శ్రీ బి. కిషన్‌లాల్‌కు చెందిన తమ్ముడు నానే కర్మాగారానికి అయన ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, పరిశ్రమల అభివృద్ధితోపాటు వ్యవసాయాభివృద్ధి కూడ జరుగవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

శ్రీ వెంగళరావు నిజామాబాద్ రావడానికి ముందు, నిజాంసాగర్ వద్ద వరద నిరోధక గేట్లు నెలకొల్పడానికి శంకుస్థాపన చేశారు. దీనికి 2.5 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

నిజాంసాగర్ ప్రాజెక్టులో నీరు నిల్వవుంచే శక్తిని పునరుద్ధరించే ప్రయత్నంలో భాగంగా, నిజాంసాగర్ గట్టును తొమ్మిది కోట్లవ్యయంతో ఎత్తు పెంచి, దృఢంగా నిర్మించవలసిందిగా ఆదేశించినట్టు అయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగమే వరద నిరోధక గేట్ల నిర్మాణమని అయన తెలిపారు.

ప్రస్తుతం నిజాంసాగర్‌కు చేస్తున్న మరమ్మతులు, అభివృద్ధి చర్యలు తాత్కాలికమైనవేనని అయన అన్నారు.

సింగూర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మొత్తం అయకట్టు అవసరాలు తీరగలవని శ్రీ రావు చెప్పారు.

రష్యాలో వాణిజ్యంపై అమెరికా శాసనం

సోవియెట్ యూనియన్ హెచ్చరిక

మాస్కో, జనవరి 16 — సోవియెట్ యూనియన్‌తో వాణిజ్యం, పరస్పర విషయాలపై అమెరికా కొత్త శాసనంవల్ల, సోవియట్ దేశాలతో అమెరికా సంబంధాలు దెబ్బతినే ప్రమాదం కలదని సోవియెట్ వ్యాఖ్యాత నేడు హెచ్చరించారు.

నొవాస్తీ వార్తాసంస్థ రాజకీయ విలేకరి పై విధంగా వ్యాఖ్యానించారు. అయితే అమెరికా రాజకీయ వాస్తవికతను, విజ్ఞతను దృష్టిలో వుంచుకొని తన విధానాన్ని మార్చుకోనగలదన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.

అమెరికాతో సోవియెట్ సంబంధాలు అయిదు సిద్ధాంతాలపై ఆధారపడి వున్నాయని ఎ పి ఎన్, రాజకీయ విలేకరి పేర్కొన్నారు.

ఇద్దరు మంత్రులకు అస్వస్థత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — రెవిన్యూ శాఖమంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్నవికారాబాద్ ప్రాంతంలో పర్యటనలో వుండగా స్వల్పంగా గుండెపోటు వచ్చినట్టు తెలిసింది.

తక్షణం అయనను హైదరాబాద్ తీసుకొనివచ్చి వైద్య పరీక్ష, చికిత్స చేయించారని. మంత్రి ఈరోజు ఆరోగ్యంగానే వున్నారని తెలిసింది.

ఆర్థిక మంత్రి శ్రీ పీసరి రంగారెడ్డి కూడా అనారోగ్యంగా వున్నారు. ఈ నెల 21వరకు అన్ని కార్యక్రమాలను శ్రీ రంగారెడ్డి రద్దు చేసుకొని, వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకొంటున్నారు.

వరంగల్లుతాలూకాగ్రామంలో కొట్లాట: ఒకని దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వరంగల్లు, జనవరి 16 — వరంగల్లు తాలూకా ఎద్దారం గ్రామంలో మొన్న జరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా, పెక్కుమంది గాయపడినట్టు ఇక్కడకు అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల అనుయాయుల మధ్య విభేదాలు ఈ కొట్లాటకు దారితీసినవట. గాయపడిన వారినందరిని ఎమ్. జి. ఎమ్ ఆసుపత్రిలో చేర్చారు. దర్యాప్తు జరుగుతున్నది.

విశాఖ రేవులో ఎగుమతులకు వసతిలేని స్థితి

రాష్ట్ర వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుని విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — రాష్ట్రంలో ప్రధానమైన హార్బరు అయిన విశాఖ రేవునుంచి సరకుల ఎగుమతికి నౌకలు నత్యం కావడంలేదన్న వార్తలను దృష్టిలో పెట్టి తీసుకొనివస్తూ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. పాత్రో కేంద్ర షిప్పింగ్, రవాణా శాఖల మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు వేర్వేరుగా లేఖలు వ్రాశారు.

నౌకలు విశాఖ రేవుకు రాకపోవడంవల్ల ఎగుమతిదారులు తమ వస్తువులను ఆ రేవుకు పంపడంలేదని, ఈ పరిస్థితిని వెంటనే తగు పరిధిగా నివారించాలని అయన వారిని కోరారు.

నౌకలు విశాఖ రేవుకు రాకపోవడంవల్ల విశాఖలో వున్న ఎగుమతిదారులు కూడా తమ వస్తువులను ఎగుమతుల నిమిత్తం అమితమైన వ్యయంతో మద్రాసు లేదా కలకత్తా రేవులకు పంపవలసి వస్తున్నదని అయన పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు: ప్రభుత్వ సహాయానికై శాసన సభ్యుని విజ్ఞప్తి

నెల్లూరు, జనవరి 16 — నెల్లూరుజిల్లాలో ముఖ్యంగా జిల్లాలోని నాన్-డెల్టా తాలూకాలలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరవు నివారణ కార్యక్రమాలు చేపట్టాలని శాసన సభలో సోషలిస్టు డిమొక్రాటిక్ ప్రధాన గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి నేడు కోరారు.

వర్షాభావ పరిస్థితులవల్ల జిల్లాలో వరి పంట మొత్తం దెబ్బతిన్నదని, వ్యవసాయ కూలీలతో పాటు రైతులు దుర్భరమైన కష్టాలు ఎదుర్కొంటున్నారని శ్రీ రెడ్డి ఒక ప్రకటన పేర్కొన్నారు.

జిల్లాలో ఇరిగేషన్ పనులను అక్కడి వెంటనే చేపట్టవలసిన అవసరంవున్నదని. భూమిశిస్తుకు రెమిషన్ మంజూరు చేయాలని. రైతులకు పశుగ్రాసాన్ని సరఫరాచేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో జయప్రకాశ్ నారాయణ్ పర్యటన

హైదరాబాద్, జనవరి 16 — ఫిబ్రవరి ఏడవ తేదీనుంచి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తారని సర్వ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

ఫిబ్రవరి 7, 8 తేదీలలో శ్రీ నారాయణ్ హైదరాబాదులో వుంటారు. రెండవ తేదీన విజయవాడ వస్తారు. ఫిబ్రవరి పదవ తేదీన మద్రాసు వెడతారు.

ఆఫ్రికన్ దేశాల జాతివివక్ష నిర్మూలన కృషికి మద్దతు

టాంజానియా ప్రధానికి ఇచ్చిన విందులో ఉప రాష్ట్రపతి శ్రీ జెట్టి హామీ

న్యూఢిల్లీ, జనవరి 16 — ఆఫ్రికా ఖండం మొత్తంలో విదేశాల పెత్తనం, జాతి వివక్ష పూర్తిగా తొలగిపోయేవరకు భారత ప్రభుత్వం, ప్రజలు ఆఫ్రికన్ ప్రజలకు బాసటగా ఎల్లప్పుడూ నిలబడతారని ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. జెట్టి నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

భారతదేశాన్ని సందర్శిస్తున్న టాంజానియా ప్రధాని రషిది హామీ కవావా గౌరవార్థం సందుపేస్తూ శ్రీ జెట్టి ఆఫ్రికా ఖండోద్యమాలలో టాంజానియా నిర్వహిస్తున్న ప్రధాన పాత్రను ప్రశంసించారు. పోర్చుగీసు వలస భావం నశించడం, జింబాబ్వేలో అల్పసంఖ్యాకుల ప్రభుత్వం మరిగిపోవడం ప్రారంభంకావడం టాంజానియా కృషి ఫలితాలని శ్రీ జెట్టి అన్నారు.

టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే నాయకత్వానికి ఆఫ్రికా ప్రజలు ముఖ్యంగా ఋణపడి వున్నారని శ్రీ జెట్టి పేర్కొన్నారు.

కవావాకు స్వాగతం చెప్పడంలో తన ఆనందాన్ని, వ్యక్తంచేసా శ్రీ జెట్టి ఇండియా, టాంజానియా దేశాలు ఒకదానికొకటి కొత్తదేశాలుకావని, శాంతిసౌభ్రాతృత్వం, అలీన విధానాలు అన్న సూత్రాలకే ఈ రెండు దేశాలు కట్టుబడి వున్నాయని అయన చెప్పారు.

ప్రధాన మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 16 — టాంజానియన్ రెండవ ఉపాధ్యక్షులు, ప్రధాని శ్రీ రషీద్ కవవా, ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ ఉభయదేశాల మధ్య సంబంధాలు, అంతర్జాతీయ పరిస్థితి గురించి చర్చలు ప్రారంభించారు.

ప్రధాని ఇందిరా గాంధి, ప్రధాని కవవా సహాయకులు లేకుండా 15 నిమిషాల సేపు చర్చలు జరిపారు.

తరువాత ఉభయ దేశాల ప్రతినిధివర్గాల సంప్రతింపులలో పాల్గొనడానికి ఉభయదేశాల నాయకులు సమావేశం జరిగే స్థలానికి వెళ్ళారు.

భారత ప్రతినిధివర్గంలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్, ఉప విదేశాంగ మంత్రి శ్రీ బిపిన్ పాల్ దాస్, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్ పాధ్యాయ, విద్యా మంత్రి శ్రీ నూరుల్ హసన్, విదేశాంగ శాఖ, వాణిజ్య శాఖ, విద్యాశాఖల సీనియర్ అధికారులు వున్నారు.

ఉభయ దేశాలమధ్య సాంకేతిక సహకారం పెంపొందించడం, సాంస్కృతిక సంబంధాలను పటిష్టం చేయడం గురించి ప్రస్తావించినట్టు తెలుస్తున్నది.

వివిధ రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాల అభివృద్ధిని గురించి [illegible] దేశాల అధి[illegible] చర్చిస్తారు. [illegible]

'ఇప్పటిలో ఎన్నికలు లేవు'

—ప్రధాని శ్రీమతి ఇందిర వివరణ

న్యూఢిల్లీ, జనవరి 16 — దేశంలో అత్యవసరపరిస్థితి అనంతరం ఎన్నికలు జరగే అవకాశం లేదని ప్రధాని ఇందిరా గాంధి భావిస్తున్నారు.

ప్రసంగ పెదరలిస్టుల ప్రసంగ సంఘం ఆవిర్భావ మహాసభకు వచ్చిన ప్రతినిధులలో ఒకరు అడిగిన ప్రశ్నకు ప్రధాని సమాధానం చెబుతూ, "మాకు ఇప్పుడేమి ఎన్నికలు లేవు. అత్యవసర పరిస్థితి కూడా ఎటి ఎన్నికలు లేవు [illegible] అన్నారు. [illegible] కూడా అణ్యస్త్రాల ఉత్పత్తిని ఆపుచేయడం తప్పనిసరి అవుతుందని ప్రశ్నించగా, ఆర్థిక ప్రగతి సాధనకు అణుశక్తి కూడా ఒక సాధనమని అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఐక్యరాజ్య సమితి దాని [illegible] సాధించలేకపోతున్నదని. అయితే ప్రపంచ శాంతి పరిరక్షణకు మరొక సంస్థలేదని [illegible] మహాసభకు హాజరవుతున్న [illegible] న్యాయార్థం కుదిరిందని [illegible] కూడా

శ్రీ సుబ్బిరెడ్డి సమర్పించు
నందీ ఫిలింస్
పండంటి సంసారం
దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A
నిర్మాత: జె. ఎ. రామచంద్రయ్య పాటలు: వి. మహాదేవన్
సంగీతం: శ్రీ కుమారస్వామి పిక్చర్స్ లిమిటెడ్
జనవరి 23
ఉదయం ఆటతో ప్రారంభం!

1975 జనవరి 17 శుక్రవారం	1975 జనవరి 18 శనివారం
శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య శుద్ధ॥ పంచమి: రా॥ 21-03 పూర్వాభాద్ర: రా॥ 12-03 వర్జ్యం: లేదు	శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య శుద్ధ॥ షష్ఠి: రా॥ 1-49 ఉత్తరాభాద్ర: రా॥ 2-13 వర్జ్యం: ఉ॥ 10-31 నుంచి 12-15 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

మరొక సమ్మె

దేశంలో కొంత కాలంపాటు సమ్మెలను, వాయిదా వేయాలన్న విజ్ఞప్తులేతప్ప, వాటిని పాటిస్తున్న జాడ ఎక్కడా కనబడడంలేదు. విజ్ఞప్తుల దారి విజ్ఞప్తులది, సమ్మెల దారి సమ్మెలది.

ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా. ఎల్. ఐ. సి. మొదలైన సంస్థల తర్వాత క్రిందటేడాది రైల్వేలలో పెద్ద సమ్మె జరిగింది. ఇప్పుడు రేవు కార్మికుల వంతు వచ్చింది.

తక్కిన సంస్థలలోవలె రైల్వేలలో కూడా సమ్మెను ప్రభుత్వం విచ్ఛిన్నం చేయగలిగింది. లక్షలాది కార్మికులు సమ్మెలో పాల్గొన్నప్పటికి, రైల్వేలు పూర్తిగా స్తంభించిపోకపోవడంవల్ల, ఏదో విధంగా కొన్ని సర్వీసులనైనా నిర్వహించగలగడం వల్ల, సిబ్బందిలో అనైక్యంవల్ల ఆ సమ్మె విఫలమైంది.

కాని, ఇప్పుడు ప్రారంభమైన సమ్మెలో రేవు కార్మికులు దాదాపుగా పూర్తిగా పాల్గొంటున్నట్టు, రేవులలో కార్యకలాపాలన్నీ స్తంభించిపోయినట్టు వార్తలు తెలుపుతున్నాయి. రైల్వే యూనియన్‌లలో కంటె రేవు కార్మికుల యూనియన్‌లలో ఎక్కువ ఐకమత్యం వున్నట్టు దీనివల్ల అవగత మవుతున్నది.

రైల్వేలలో సమ్మెవలె రేవులలో సమ్మె ప్రత్యక్షంగా ప్రజాజీవితాన్ని చికాకుపరచగలిగింది కాదుగాని, దానివలె ఇది సయితం దీర్ఘకాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీయగలిగిన దనడంలో సందేహంలేదు. ఆహారధాన్యాలు మొదలుకొని పరిశ్రమలకు కావలసిన ముఖ్యమైన ముడివస్తువులు, యంత్రసామగ్రి భారతకు రవాణా నిలిచిపోతుంది. ఇప్పటికే మన రేవులు మన్ను ఎగుమతి, దిగుమతి అవసరాలను పూర్తిగా నెరవేర్చగల స్థితిలో లేవు. ఇప్పుడు దీనికి సమ్మె తోడైతే పరిస్థితి ఎంతగా క్షీణించగలదో ఊహించుకోవచ్చు.

ఈ పరిస్థితిని వారించడానికి ప్రభుత్వం, కార్మిక నాయకులు చేయవలసినదంతా చేయాలే దన్న అనుమానం కలుగుతుంది. మూడు వారాలు ముందుగానే నోటీసు ఇచ్చినప్పటికి సమ్మె నివారణకు చర్చలను చివరివరకు ప్రారంభించలేదని కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఒకవంక చర్చలు జరుగుతుండగానే, వాటి పర్యవసానం తేలకుండానే, గడువు పూర్తి అయినందున కార్మికులు నోటీసుమేరకు సమ్మె ప్రారంభించవలసి రావడం ప్రభుత్వపు జాప్యాన్ని సూచిస్తున్నది.

కార్మికుల కోర్కెలలో ముఖ్యమైనది కరవుభత్యానికి సంబంధించినది. వారు నూరు రూపాయలను కోరుతుండగా, ప్రభుత్వం చివరి క్షణం వరకు అంగీకరించక, ఆఖరులో 50 రూపాయలకు అంగీకరించినదట. ఇది కార్మికులకు సమ్మతం కాలేదు. ఇంతేకాక, తాత్కాలిక సహాయంగా ఎంత ఇవ్వనున్నదో కూడా ప్రభుత్వం చెప్పలేదని కూడా కార్మిక నాయకులు అంటున్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం గత సంవత్సరంలో పెక్కు చర్యలను గైకొన్నప్పటికి అవి చాలవరకు విఫలమైనాయి. ధరల దారిని ధరలు పెరుగుతూనే వున్నాయి. ఇందువల్ల కార్మికలోకంలో అసంతృప్తి, కరవుభత్యం పెంచవలెనన్న వారి కోర్కె అర్థం చేసుకోదగినవే. అదే సమయంలో వ్యయాన్ని అదుపు చేయడంద్వారా ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గించవలెనన్న ప్రభుత్వపు ఆత్రుత సయితం అర్థం చేసుకోదగింది. తన ఉద్యోగులకు చెల్లించవలసిన కరవుభత్యం, బకాయిల విషయంలో కేంద్రప్రభుత్వం ఎటూ తేల్చుకొనలేక పోవడానికి కారణం ఇదే.

కాని, ఇది వాయిదా వేస్తూ పోయినంత మాత్రాన పరిష్కారం కాగల సమస్య కాదు ఎప్పటికైనా దీన్ని ప్రభుత్వం ఎదుర్కొనక తప్పదు. ధరలను అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యం ఈ సమస్యకు మూలకారణం. కాని, ఇప్పుడు జరుగుతున్న రేవు కార్మికుల సమ్మెను పోలినవి ఈ సమస్యను [illegible] తీవ్రం [illegible]డానికి మాత్రమే [illegible] విప[illegible] కూడా [illegible] తేల్చుకొన్నారు. [illegible]

సింగరేణి గనులవద్ద సూపర్ థర్మల్ కేంద్రం

కేంద్రం తగినన్ని నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ సభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాద్, జనవరి 16— సింగరేణి బొగ్గు గనుల వద్ద సూపర్ థర్మల్ కేంద్రం నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు సమకూర్చినట్లయితే, వచ్చే ఆయిదారెండేళ్లలో దక్షిణ భారత రాష్ట్రాలన్నిటికీ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సరఫరా జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రకటించారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 12 కోట్ల టన్నుల బొగ్గు వెలికి తీయాలన్నది లక్ష్యంగా పెట్టుకోవడంవల్ల, గనులలో నుంచి సరాసరి విద్యుచ్ఛక్తి కేంద్రానికి బొగ్గును తరలిస్తే ఎక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే అవకాశం వుందని ఆయన అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సహాయంతో పారిశ్రామికవేత్త శ్రీ బి. కిషన్‌లాల్ ఇక్కడ నిర్మించిన తవుడునూనె కర్మాగారానికి ప్రారంభోత్సవం చేసి, ముఖ్యమంత్రి ఈ విషయాలు చెప్పారు.

వ్యవసాయాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి అవసరాలు రోజురోజుకు పెరుగుతున్నందున ఈ పథకం రూపొందించడం జరిగినదని ఆయన తెలియజేశారు.

ఈ నూనె తవుడు కర్మాగారం నిర్మాణానికి 30 లక్షలు వ్యయం చేశారు. సాధారణంగా ఈ కర్మాగారం ఏడాది, ఏణ్ణర్తంలో నిర్మాణం జరగవలసి వుండగా, అటు నెలలలో పూర్తి చేయించి, శ్రీ కిషన్‌లాల్ రికార్డు స్థాపించారని, యంత్ర పరికరాలు సమకూర్చిన సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

పథకం విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం అధ్యక్షత వహించగా, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ చొక్కారావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి, అటవీ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ పథకం ప్రసంగించారు.

ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ వారు కార్మికులతో పట్టణంలో పెంపొందించుకుని వారికి జీవితత్యాగం ఉదారంగా చెల్లించవలసిన అవసరాన్ని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య వ్యక్తపరిచగా, అటవీ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ తమ ఖాతాంక్షలు తెలియజేశారు.

వేదిక పైనుంచి ముఖ్యమంత్రి మీద పొక్కడంతో పరిశ్రమ ఎక్కిపారంభించింది.

సర్వసేవాసంఘం కార్యకలాపాలు

సంవత్సరంపాటు నిలిపివేయాలని అధ్యక్షుని సూచన

వాగపూర్, జనవరి 16— బీహార్ ఉద్యమంపై అగ్రనాయకులలో తీవ్ర విభేదాల దృష్ట్యా సర్వసేవాసంఘం కార్యకలాపాలను ఒక సంవత్సరం పాటు "నిలిపివేయడం" గురించి ఎక్కిళించాలని సర్వసేవా సంఘం అధ్యక్షుడు శ్రీ బనారసీదాస్ దాదు నిన్న సూచించారు.

బీహార్ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తూ సర్వసేవాసంఘ సమయుక్త కార్యదర్శి శ్రీ నరేంద్ర దూబేకి పంపిన లేఖలో సర్వసేవాసంఘం అధ్యక్షులు ఈ సూచన చేశారు.

ఆచార్య వినోభాభావే మౌనవ్రతం ముగించేంతవరకు సర్వసేవాసంఘం కార్యకర్తలు వ్యక్తిగత హోదాలో తమ తమ కార్యకలాపాలను కొనసాగించడానికి అనుమతించాలని శ్రీ దాదా కోరారు.

ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం

శ్రీ జయప్రకాశ్‌కు ఎటి జోక్యం వుండబోదట

షిమోగా, జనవరి 16— అఖిలభారత సర్వసేవా సంఘం కార్యదర్శి శ్రీ శాకూర్ దాస్ బంగ్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ లోకసభ లేదా అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించడంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు ఎట్టి పాత్ర వుండబోదని స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమాన్ని పీపుల్స్ కమిటీలకు వదలడం కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్దేశించినట్టిది మాత్రమే కాదని, ఆవిధితికి అలవాలమై, పరిపాలనను సమర్థంగా నిర్వహించలేని స్థితిలో వున్నట్టు తాము కనుగొన్న ఎడలో డి. ఎం. కె. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా తాము ఆందోళన జరపగలమని శ్రీ బంగ్ విశదీకరించారు.

ఇండియన్ క్రికెట్‌కు పునరుత్తేజం

నెలరోజులలో అప్పటికి, ఇప్పటికి ఎంతటి మార్పు! నెలరోజుల క్రితం, ఢిల్లీ టెస్ట్‌లో ఇన్నింగ్స్ ఓటమి అనంతరం, ఇండియన్ క్రికెట్‌ను సభ్యులు అభిమానులు తీవ్రమైన నిరాశలో పడిపోయారు. ఈ దెబ్బలు ఇక తినలేమని అప్పుడు అనిపించింది.

రెండుసార్లు వరుసగా ఓడించిన ఇంగ్లండ్ జట్టు చేతిలో 1973లో సంభవించిన ఘోర పరాజయం అజిత్ వాడేకర్‌ను క్రికెట్ నుంచి నిష్క్రమింపచేసింది. 1971లో వెస్టిండీస్ జట్టుపై సాధించిన విజయాన్ని, ఇప్పుడు అంతకంటె ఘోరంగా కోల్పోతున్నామనే నిస్పృహ ఆ సమయంలో ఏర్పడింది. ఇండియన్ క్రికెట్ భవిష్యత్తుపై అయోమయంలో పడిపోవడమేకాక స్కూల్ బాయ్స్ జట్టు స్థాయికి దిగజారిపోయిందా? అనిపించింది.

ఈ స్థితిలో మొదట కలకత్తా, తరువాత మద్రాసులో ఇండియా విజయం సాధించింది. కలకత్తా టెస్ట్ ఇండియన్ క్రికెట్‌కు తిరిగి జీవంపోయగా మద్రాసు టెస్ట్ భవిష్యత్తుకు బలం చేకూర్చింది.

విజయ సాధకులు

ప్రతివిజయం కొందరు హీరోలను సృజిస్తుంది. ఇండియా విజయానికి కారకులైన హీరోలలో ప్రథమునుడు గుండప్ప విశ్వనాథ్. తన స్వంత పట్టణం బెంగళూరులో ప్రపంచమంతా జరిగిన క్రికెట్ టెస్టులో పాంచిన అపజయానికి ప్రతీకారంగా అందరు పరుగులు సాధిస్తున్నాడా అనిపిస్తున్నది. 1971లో వెస్టిండీస్‌లో తన నమ్మకమైన బ్యాటింగ్‌తో మనీలీ గావస్కర్ ఎంతటి సంచలనం కలిగించాడో, ఇప్పుడు విశ్వనాథ్ కూడా వెస్టిండీస్‌కు అంతటి సమస్యగా రూపొందాడు.

రెండు టెస్ట్‌లలో విశ్వనాథ్ వరుసగా 52; 139; 97; 46 పరుగులు చేశాడు. మద్రాసు టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 97 పరుగులతో అజేయంగా నిలిచిపోయాడు. ఈ "చిట్టిమనిషి" రెండుసార్లు "మాన్ ఆఫ్ ది మ్యాచ్" కావడం అద్భుతమేమీకాదు.

అదే విధంగా కలకత్తా టెస్ట్‌లో 36 పరుగులతో తన టెస్ట్ జీవితాన్ని ప్రారంభించిన యువకుడు అన్షుమాన్ గయక్వాడ్ మద్రాసు టెస్ట్ విజయంలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించి, సెలెక్టర్ల విశ్వాసాన్ని ధ్రువపరచాడు. ఇండియన్ మలి ఇన్నింగ్స్‌లో అతడు చేసిన 80 పరుగులు పుష్పతో కలిసి ఎనిమిదవ వికెట్‌కు సాధించిన 64 పరుగులు ఇండియా ఆత్మవిశ్వాసంతో విజయంవైపు పురోగమించడాన్ని సాధ్యం చేశాయి.

గయక్వాడ్‌లో ప్రశంసనీయమైన ప్రత్యేకత మరొకటి వున్నది. ఇండియన్ బ్యాట్స్‌మెన్ పేస్ బౌలర్లను ధైర్యంగా ఎదుర్కోలేకపోయినప్పుడు, కాని గయక్వాడ్ పేస్ బౌలింగ్‌ను ధైర్యవంతంగా ఆడాడు. మద్రాసు టెస్టులో నలుగురు ఫాస్ట్ బౌలర్లను ఎట్టి జంకులేకుండా ఎదుర్కొన్నాడు. ఇటువంటి బ్యాట్స్‌మెన్ ఇండియాకు పదేళ్ల పర్యటనల సమయంలో ఎంతయినా అవసరం.

ఇండియా విజయానికి మరి రెండు కారణాలుకూడా వున్నాయి. అవి అఫ్‌స్పిన్ బయటగా వేసే బంతులను కొట్టే మనస్తత్వాన్ని ఇండియన్ బ్యాట్స్‌మెన్ వదలుకోవడం. లాయిడ్ బ్యాటింగ్ వైఫల్యం.

స్పిన్నర్ల దేశం

ఇండియన్ క్రికెట్ అదినుంచి స్పిన్ బౌలింగ్ మీదనే పూర్తిగా ఆధారపడి వున్నది. అయినప్పటికి క్రితం సంవత్సరం ఇంగ్లండ్ పర్యటన, మొన్నటి బెంగుళూరు, ఢిల్లీ టెస్ట్‌లు ప్రత్యర్థిని మరుబౌలింగ్ ఎదుర్కోవడానికి అడుగులేయగలదా అన్న సందేహాలను కలుగజేసింది.

వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్, ముఖ్యంగా లాయిడ్, మరు బౌలర్లను తన చిత్తం వచ్చినట్టుగా దాడుల్ని ప్రారంభించాడు. దీనికితోడు, క్రికెట్ నియమంలో ఫాస్ట్ బౌలింగ్‌వల్ల గౌరవం, అభిమానం అధికమైనాయి. ఈ దశలో ఇండియన్ స్పిన్నరు వరుసగా రెండుసార్లు తమ అధిక్యతను ప్రదర్శించి, ఇండియాకే కాక స్పిన్ బౌలింగ్ కళకే విజయాన్ని, గౌరవాన్ని ఆపాదించి పెట్టారు. ప్రసన్న, చంద్రశేఖర్, వెంకట్ త్రయం, పరిస్థితులు అనుకూలంగా వున్నప్పుడు, ఎంతటి ఉన్నత స్థాయిలో బౌల్ చేయగలరో నిరూపించి, తమ ప్రముఖ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. సోల్కార్ వీళ్లలో వారికి యిచ్చిన తోడ్పాటు, ప్రత్యేకంగా మద్రాసు టెస్టులో ప్రశంసనీయం.

ధారాళంగా ఆడగలరని పేరు పడిన వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్ మొదటి ఇన్నింగ్స్‌లో 192 పరుగులకు, రెండవ ఇన్నింగ్స్‌లో 154 పరుగులకు బౌట్ చేయడం ఇండియన్ స్పిన్నర్ల త్రయానికి నూతన సంవత్సరంలో మరొకమహా విజయంగా చెప్పవచ్చు. వెస్టిండీస్ ఇండియాపై ఇంతకుముందెప్పుడూ ఎన్నడూ చేయలేదు. లాయిడ్ బొంబాయిలో ఏమి చేస్తాడో చూడాలి.

సీరీస్ సమం

మద్రాసులో నిన్నటి గెలుపుతో ఇప్పటికి జరిగిన నాలుగు టెస్టులలో రెండింటిని ఇండియా గెలుచుకుంది. సీరీస్‌ను సమం చేసింది బెంగుళూరు, ఢిల్లీ టెస్టులను వెస్టిండీస్ వరుసగా గెలుచుకోగా, కలకత్తా, మద్రాసు టెస్టులలో ఇండియా వరుసగా విజయలక్ష్మిని చేపట్టింది.

ఈ విధంగా వరుసగా రెండు టెస్టులు ఓడిపోయి, ఆ తర్వాత రెండు టెస్టులను గెలుచుకున్న సందర్భాలు ప్రపంచ క్రికెట్ చరిత్రలో వ్రేళ్ళమీద లెక్కించదగినన్ని మాత్రమే వున్నాయి.

కాని మొదటి రెండు టెస్టులలో వరాజయం పొంది కూడా చివరి మూడు టెస్టులు గెలుచుకుని, రబ్బర్ సాధించిన సందర్భం ఒక్కటే వున్నది. డాన్ బ్రాడ్మన్ 1931-32లో ఇలాంటి విజయాన్ని ఆస్ట్రేలియాకు సాధించిపెట్టాడు. మొదటి రెండు టెస్ట్‌లలో ఇంగ్లండుపై ఓడిపోయినప్పటికీ, బ్రాడ్మన్ తన బ్యాటింగ్ దక్షతతో చివరి మూడు టెస్ట్‌లు గెలిచాడు.

బ్రాడ్మన్ అప్పుడు సాధించిన అపూర్వ విజయాన్ని తిరిగి ఇప్పుడు ఎవరో సాధించాలంటే, తన బ్యాటింగ్‌ను మెరుగుపరుచుకోవడం అత్యావసరం. విశ్వనాథ్ ఒక్కడే బ్యాటింగ్ భారం ఎంతకాలం మోయగలడు? కెప్టెన్‌గా సాహసాన్ని, సామర్థ్యాన్ని ప్రదర్శించినప్పటికి, ఎవరో ఒకరు అదృశ్యమైన బ్యాటింగ్ ధాటి ఈ దశలో చెలికిరావడం అవసరం.

అప్పుడు మాత్రమే 23 వ తేదీ నుంచి ప్రారంభంకానున్న బొంబాయి టెస్ట్ చరిత్రగతిలోగంగా నిలిచిపోగలదు. గవాస్కర్ కూడా జట్టులో చేరి, దేశంతూర్పుతీరంలో ప్రారంభమైన దిగ్విజయ పతాకం, పశ్చిమ తీరంలో సుప్రతిష్ఠిత మౌతుండన్న క్రికెట్ క్రీడాభిమానుల ప్రగాఢ అకాంక్ష, సఫలం కావాలని ఆశిద్దాం.

—ఐ. వెంకట్రావు

సంగ్రహ వార్తలు

ఇండియా - బల్గేరియా సంయుక్త బృందాలు

న్యూఢిల్లీ, జనవరి 16— వివిధ సాంకేతిక, శాస్త్ర రంగాలలో ఫలప్రదమైన ప్రయోజనాలను అనుగుణంగా సహకరించుకునేందుకు నిపుణులతో కూడిన సంయుక్త బృందాలను ఇండియా, బల్గేరియా ఏర్పాటుచేసుకున్నట్టు విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇండియన్ రెస్టారెంట ఏర్పాటుకు పోలెండ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 16— మర్యాదతరగతి నగరాలలో హోటళ్ళు ఏర్పాటుచేయవలసిందిగా ఇండియాకు పోలెండ్ వాణిజ్య మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇండియా-బల్గేరియా ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 16— సైకండరీ పాఠశాలలు, విశ్వ విద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యాసంస్థలు యిచ్చే డిగ్రీలను పరస్పరం గుర్తించుకునే ఒప్పందాన్ని ఇండియా, బల్గేరియాలు నిన్న వంతకాలు చేశాయి.

స్టేట్స్‌మన్ పత్రిక శతవార్షికోత్సవం

కలకత్తా, జనవరి 16— కలకత్తా దినపత్రిక "స్టేట్స్‌మన్" స్థాపించి నిన్నటికి 100 ఏళ్ళు. ఈ సందర్భంగా నిన్న కార్యాలయం ఆవరణలో సంస్థ డైరెక్టరు సర్ నిరేన్ ముఖర్జీ భార్య శ్రీమతి లేణుముఖర్జీ "స్టేట్స్‌మన్" పతాకాన్ని ఎగురవేశారు.

నైజీరియన్ ప్రభుత్వ వ్యతిరేకత

లాగోసియా, జనవరి 16— బ్రిటన్ ఆధిపత్యంలోవున్న ఎస్కోబెడో స్థావరం ప్రాంతంలోని పదినేల మంది బ్రిటిష్ పైలట్ కాందిశీకులను బ్రిటన్‌కి అప్పగించాలన్న బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయాన్ని నైజీరియా ప్రభుత్వం వ్యతిరేకించింది. వీరు క్రికెట్ తీరు బాటు సమయంలో అక్కడకు పారిపోయారు.

వివాదంలో వున్న నటరాజ విగ్రహం

లండన్, జనవరి 16— హైకోర్టు నిర్ణయం తేలేవరకు, నటరాజ కాంస్య విగ్రహాన్ని ఒక లండన్ బ్యాంకులో వుంచాలని నిర్ణయించారు. ఈ విగ్రహం ఎవరిదనే విషయమై భారత ప్రభుత్వానికి అమెరికాకు మధ్య నడుస్తున్నది.

చైనా ప్రధాని చౌఎన్-లై

హాంగ్‌కాంగ్, జనవరి 16— కడచిన కొమ్మిది నెలలుగా అస్వస్థులుగా అనుపించిన చైనా ప్రధాని చౌ-ఎన్-లై [illegible] వ్యవసాయ [illegible] మరణించిన [illegible] వార్తలు [illegible] ఏ శ్రీ పి. [illegible] అడుగుపెట్టిన [illegible]

అమెరికా-సోవియెట్ వాణిజ్యం రద్దు

కిసింజర్ ప్రకటనపై టాస్ వార్తాసంస్థ మౌనం

మాస్కో, జనవరి 16— 1972లో అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని సోవియట్ యూనియన్ రద్దు చేసుకున్నట్టు మొన్న రాత్రి వాషింగ్టన్‌లో విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ చేసిన ప్రకటనపై టాస్ ఎటి వ్యాఖ్య చేయలేదు.

డాక్టర్ కిసింజర్ వ్యాఖ్యలను టాస్ కేవలం ఉటంకించింది. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరచుకొనడానికి అమెరికాయత్నకులు కృషిచేయగలదని అయన చెప్పిన విషయాన్ని టాస్ పేర్కొన్నది.

మాస్కోలోని అమెరికా-సోవియెట్ వాణిజ్య కార్యాలయం అధినేత జాన్ కానర్ మాట్లాడుతూ అమెరికా-సోవియెట్ వాణిజ్య ఒప్పందాన్ని రష్యా త్రోసిపుచ్చినంత మాత్రాన సోవియెట్ యూనియన్ నుంచి అమెరికా వ్యాపారులు తరలి వెళ్ళిపోవలసిన అవసరంలేదని అన్నారు.

జాలిస్కో, జనవరి 16— రొడీషియాతో రాజ్యాంగ సంబంధమైన రాజీకి ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలు సఫలమయే అవకాశాలు లేవని ప్రధాన మంత్రి అయాన్ స్మిత్ అన్నారు. నల్లజాతి మెజారిటీ ప్రభుత్వానికి అప్పగించే అలోచన రొడీషియాలో ఎన్నడూ లేదని అయన అన్నారు.

కమ్యూనిస్టు దేశాలతో అమెరికా సంబంధాలు

ప్రపంచ శాంతికి ప్రాతిపదికగా ఫోర్డ్ వర్ణన

వాషింగ్టన్, జనవరి 16— ప్రపంచ శాంతికి కమ్యూనిస్టు దేశాలతో అమెరికా సంబంధాలు ప్రాతిపదిక కాగలవని, సహజీవనానికి దీర్ఘకాలిక ప్రాతిపదిక ఏర్పరచుకొనాలని ప్రెసిడెంట్ ఫోర్డ్ అమెరికన్ కాంగ్రెసుకు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగ విధానంపై ఇచ్చిన సందేశాన్ని ముగిస్తూ అయన 1972 వాణిజ్య ఒప్పందాన్ని సోవియెట్ యూనియన్ రద్దు చేసుకోవడం గురించి ప్రస్తావించకుండా ఇలా అన్నారు: "మన సిద్ధాంతాలకు, మన ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తాము. అవసరమైతే విదేశాల సవాలును దృఢ సంకల్పంతో ఎదుర్కొంటాము."

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాల భవిష్యత్తు, అంతర్జాతీయ సహకారం కొనసాగింపుపై ఆధారపడి వున్నదని అయన దిప్పారు.

పెట్రోల్ ప్రతిపత్తి విషయంలో [illegible] ప్రోత్సాహకరంగా వున్నదనీ, పరిమితి విషయమై అమెరికా-సోవియెట్ యూనియన్‌ల మధ్య చర్చలు సంతృప్తికరంగా జరుగుతున్నవనీ, చైనాతో సంప్రతింపులు కూడా ప్రోత్సాహకరంగా వున్నవని ఫోర్డ్ తన సందేశంలో పేర్కొన్నారు. పశ్చిమాసియాలో శాంతి సాధనకు కనివిని ఎరుగని దౌత్యనీతిని అమెరికా ప్రదర్శించినట్టు అయన పేర్కొన్నారు.

వ్లాడివోస్టాక్‌లో ఇటీవల జరిపిన చర్చలలో అణ్వస్త్రాల పరిమితిపై సూత్రప్రాయంగా కుదిరిన ఒప్పందంవల్ల అయన సంతోషం వ్యక్తపరిచారు. ఇటీవల తాను యూరోపియన్, జపానీస్, దక్షిణ కొరియా నాయకులతో జరిపిన సంభాషణలవల్ల కూడా ఫోర్డ్ సంతృప్తి ప్రకటించారు.

లెజిస్లేటివ్ అంశాలు లేకుండా విదేశాంగ విధానం నిర్వహణకు తనకు అనుమతినివ్వవలసిందిగా అయన అమెరికన్ కాంగ్రెసుకు విజ్ఞప్తి చేశారు.

అమెరికా పైన పరిస్థితిని ఎదుర్కొంటున్న దృష్ట్యా తరచు సంప్రతింపులు జరుపవలసినవి అయన అన్నారు.

కొత్త ఇంగ్లీషు పుస్తకాలు

విభిన్న అభిరుచులకు తగిన సాహిత్యం

వైవిధ్యంలోనేమి, పరిపుష్టిలోనేమి ఓరియంట్ పేపర్ బ్యాక్స్ తమ ఉన్నత ప్రమాణాలను కాపాడుకుంటున్నారు. (హింద్ పాకెట్ బుక్స్ (ప్రై) లిమిటెడ్, జి.టి. రోడ్డు, ఢిల్లీ-110032).

వీరు తాజాగా వెలువరించిన ఎనిమిది పుస్తకాలలో సనాతనులకు "పర్‌డమ్ ఆఫ్ ది వేదాస్" అన్న పుస్తకం వున్నది. దీనిలో 190 వేద శ్లోకాలు వున్నాయి. వీటిని శ్రీ సత్యకామ్ విద్యాలంకార్ ఎన్నిక చేశారు. (వెల నాలుగు రూపాయలు). సంస్కృతమాధ్యకలలోని శ్లోకాలను ఇంగ్లీషు అనువాదాలు చేశారు.

కవితా ప్రియులకు "యూనీ యాంథాలజీ ఆఫ్ ఇండో-ఇంగ్లీషు పొయిట్రీ" ఆలరిస్తుంది. దీని ఎడిటర్ గౌరి దేశపాండే. వెల అయిదు రూపాయలు. ఆమె కవయిత్రి అయినందువల్ల వీటి ఎన్నికలో ఆమె ప్రతిభను ప్రదర్శించింది.

నాటకప్రియులకు "దివ్యర్స్" అనే కొత్త నాటకం అనుక్తి కలిగిస్తుంది. దీన్ని రాసింది ప్రసిద్ధ నాటక రచయిత శ్రీ విజయ్ తెండూల్కర్. అయన ఇంతకు ముందు వ్రాసిన "సఖారామ్ బైండర్" నాటకం వలెనే ఇది కూడా సంచలనాన్ని రేకెత్తించవచ్చు.

వాంఛిక చరిత్రను తెలుసుకో గోరేవారికి ఆర్. ఎన్. సాలబోరీ వ్రాసిన "సెక్స్ లైఫ్ అండర్ ఇండియన్ రూలర్స్" అన్న గ్రంథం సమర్పిస్తుంది. (వెల ఏడున్నర రూపాయలు.) కాని, దీని పేరు అర్థాన్ని కలిగించే విధంగా వున్నది. ఇది మన శృంగార సాహిత్యానికి సంబంధించిన గ్రంథం కాదు. సెక్స్ పట్ల భారతీయ దృక్పథాన్ని తీవ్రంగా చర్చిస్తున్న గ్రంథమిది.

హాస్యరస భరితమైన వ్యాసం ఆర్. కె. నారాయణ్ వ్రాసిన "రిలక్టెంట్ గురు" (వెల అయిదు రూపాయలు) ఇది చక్కని శైలిలో వ్రాయబడిన గ్రంథం.

జీవిత చరిత్రలన్నా, ఆత్మకథలన్నా ఆసక్తి గలవారికి ప్రకాశ్ టాండన్ వ్రాసిన "పంజాబ్ ఎండ్‌డ్" అన్న గ్రంథం ఎంతో పునరకరిస్తుంది. (వెల ఏడు రూపాయలు) ఈయన వ్రాసిన మొదటి సంపుటం "పంజాబ్ పెంటరీ." ఇది భారతీయ ఆత్మకథలలో ఉత్తమమైనవాటిలో ఒకటి.

ఇక కాల్పనిక సాహిత్యమంటే ఆసక్తిగలవారికి పి.జి. కుట్టి కృష్ణన్ వ్రాసిన "దిపిలిడో". (వెల ఆరు రూపాయలు) జాన్ బి. ఆర్పోజో కర్మాలా వ్రాసిన "హాషన్సీ ఆఫ్ ది నైట్‌లెస్ నైట్" (వెల నాలుగు రూపాయలు) పనికివస్తాయి. వీటిలో మొదటి గ్రంథం ప్రథమంగా మలయాళంలో వ్రాయబడింది. సాహిత్య అకాడెమీ బహుమతి పొందిన గ్రంథం.

రెండవ గ్రంథ రచయిత నాహిత్యంలో అధ్యాపకులు. ఆయన అమెరికాలో పనిచేస్తున్నారు.

ఈ పుస్తకాలు ఎన్ని అభిరుచులను సంతృప్తిపరుస్తాయి

జనవాక్యం

సహకార వ్యవసాయ సంఘాల మీద లెవీ

కొల్లేరు ప్రభుత్వపు బంజరు భూములను వివిధ రకాలుగా వ్యవసాయం చేస్తున్న సహకార సమష్టి వ్యవసాయ సంఘాలుగా నిర్మాణం చేసుకొన్నవారికి మాత్రమే ప్రభుత్వపు బంజరు భూములను లీజుకు ఇచ్చి కొలేటరల్ బ్యాంకులద్వారా వ్యవసాయపు అప్పులను ఇప్పించడం జరుగుతుందని, లేనియెడల నష్టపరిహారం చెప్పనందువల్ల కృష్ణా, గోదావరి జిల్లాలలో నున్న కొల్లేరు ప్రాంతంలో వందకు పైగా సొసైటీలు సీర్కిడి 20 వేల ఎకరాల భూమిని సాగుచేస్తున్నవి. ఇట్టి సంఘాలలో కొల్లేరు మధ్య లంక దిబ్బలను, పశువులను ద్వారా కొల్లేరు మడుగు నీటిని ఆక్రమించి, సెప్టెంబరు నెలలో తోడుకుని సాగుచేసిన సంఘాలు అయిన 1. ప్రత్తి కోళ్ళపాక, 2. గుడివాక లంక 3. కొమిటి లంక, 4. పెద ఎగనమల్ల వగైరా అయిదారు సంఘాలవారు పార్యా సాగుచేసి వున్నారు.

ఈ విధంగా సాగుచేసిన భూములు ఎంత పండగలవో చెప్పనక్కరలేదు. ఏటి మీదనే ఎకరానికి నాలుగు క్వింటాళ్ళు దొన్నుగ లెవీ పడించారు. పండు కూడా అంత పండని సొసైటీలున్నవి. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నవంబరు మూడవ తేదీన కొల్లేరు చిన్న సందర్భంలో సొసైటీలలో సభ్యులు రెండున్నర ఎకరాలలోపు సాగుచేసిన భూములపై లెవీ మినహాయింపు జరుగుతుందని చెప్పారు.

అయినా ఈ రోజున లెవీవిధించడం జరిగింది. అండదండలు లేని క

హెవీ ఎలెక్ట్రికల్స్ సంస్థ పురోగతి

హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి శ్రీ జార్జి ప్రశంస

హైదరాబాద్, జనవరి 16— భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్ సంస్థ దేశానికి గర్వకారణమని కేంద్ర పరిశ్రమలు, పౌర విమానయాన శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి పేర్కొన్నారు. రామచంద్రపురంలోని ఆ సంస్థను సందర్శించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి, తన్నతిని అభివృద్ధి చేసినందుకు శ్రీ జార్జి సంస్థ కార్మికులు, యాజమాన్యాన్ని అభినందించారు.

శ్రీ జార్జి ఫ్యాక్టరీకి వచ్చినపుడు జనరల్ మేనేజరు శ్రీ ఎం. ఆర్. వాయుసు స్వాగతం పలికారు. ఫ్యాక్టరీలోని ముఖ్యమైన విభాగాలను కూడా మంత్రి సందర్శించారు.

తర్వాత ఆయన కార్మికులు, అధికారులనుద్దేశించి వేర్వేరుగా ప్రసంగించారు.

ఖమ్మం, కృష్ణాజిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16— ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు 17 వ తేదీ నుంచి మూడురోజులు ఖమ్మంజిల్లాలో పర్యటిస్తారు. 20 వ తేదిన కృష్ణాజిల్లాలో పర్యటించి ఆ మరుసటి రోజున తిరిగి వస్తారు.

ఖమ్మంలో ఆయన పాలేరు ప్రాజెక్టు, మూసీ బ్యారేజీకు శంకుస్థాపన చేస్తారు. చిన్న రైతుల సంస్థకు ప్రారంభోత్సవం చేస్తారు.

జనవరి 19 న కొత్తగూడెంలో థర్మల్ కేంద్రంలో అరవ యూనిట్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ బత్తిన సుబ్బారావు

సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఈ నెల 19 నుంచి రెండు రోజులు తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తారు.

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అథ్లెటిక్ పోటీలు: పంజాబ్‌కు రెండు బంగారు పతకాలు

హైదరాబాద్, జనవరి 16— ఇక్కడి లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న 19 వ అంతర్రాష్ట్ర ఎథ్లెటిక్ పోటీలలో నేడు రెండవ రోజున పంజాబ్ రెండు బంగారు పతకాలు గెల్చుకుంది. సీనియర్ బాలుర షాట్‌పుట్ పోటీలో పంజాబ్‌కు చెందిన శ్రీ మోహన్‌సింగ్. జూనియర్ బాలుర జావెలిన్‌లో పోటీలో శ్రీ జోగిందర్ సింగ్ ప్రథములుగా నిల్చారు.

పురుషుల 20 కిలోమీటర్ల నడక పందెంలో కర్ణాటకకు చెందిన శ్రీ అరోకియా స్వామి బంగారు పతకం సాధించారు. సీనియర్ బాలుర హైజంప్ పోటీలో రాజస్థాన్‌కు చెందిన శ్రీ బల్‌తాజ్‌సింగ్ ప్రథమస్థానం పొందారు.

పదివేల మీటర పరుగులో ఆంధ్రునికి గోల్డు మెడల్

నిన్నటివరోజున జరిగిన పదివేలమీటర్ల పరుగు పందెంలో ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన శ్రీ శివనాథ్ సింగ్ ప్రథములుగా నిల్చారు. ఆయన పదివేల మీటర్లు 29 నిమిషాల 33 2 సెకన్లలో పరుగెత్తి జాతీయ రికార్డు నెలకొల్పారు.

శ్రీ శివనాథ్‌సింగ్ ఇటీవల ఆసియా క్రీడోత్సవాలలో పదివేల లీటర్ల పందెంలో వెండి పతకం, ఐదువేలలీటర్ల పరుగులో బంగారు పతకం గెలుపొందారు.

పోటీలకు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ జె. జీవానందరావు ప్రారంభోత్సవం చేశారు. 19 రాష్ట్రాలకు చెందిన వెయ్యి మంది క్రీడాకారులు, అధికారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ నెల 17 వరకు పోటీలు జరుగుతాయి.

తూర్పు మండలం డేవిస్‌కప్ సెమీఫైనల్స్ పోటీలు

లక్నో, జనవరి 16— నేడిక్కడ జరిగిన తూర్పు మండలం డేవిస్‌కప్ సెమీఫైనల్స్ పోటీలలో న్యూజిలాండ్ జట్టు ఇండియాపై 2.0 స్కోరులో అధికత్య సంపాదించింది.

నిన్న సగంలో ఆగిపోయిన సింగిల్స్ మ్యాచ్ నేడు కొనసాగింది. న్యూజిలాండ్‌కు చెందిన బ్రైన్ ఫెయిర్‌లీ ఇండియాకు చెందిన శ్రీ ఆనంద్ అమృతరాజ్‌పై విజయం సాధించి, న్యూజిలాండ్‌కు 2—0 అధికత్య సంపాదించి పెట్టారు.

మాడ్రిడ్‌లో చదరంగం పోటీలు

మాడ్రిడ్, జనవరి 16— సోవియెట్ చదరంగం క్రీడాకారుడు అనటోలీ కార్పోవ్ నిన్న ఇక్కడ ప్రదర్శనంలో ఉత్తమ చదరంగం క్రీడాకారునిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ విధంగా గెలవడం వరసగా ఇది రెండవ పర్యాయం.

ద్వితీయ, తృతీయ స్థానాలు కూడా సోవియెట్ యూనియన్‌కే లభించాయి.

బదవ టెస్ట్‌లో బ్రిజేష్ పటేల్‌కు స్థానం

మద్రాసు, జనవరి 16— ఇండియా క్రికెట్ కంట్రోల్‌బోర్డు నిన్న బదవ క్రికెట్ టెస్ట్‌లో పాల్గొనే భారత క్రీడాకారుల పేర్లను ప్రకటించింది. కొత్తగా కర్ణాటకు చెందిన శ్రీ బ్రిజేష్ పటేల్‌కు స్థానంకల్పించారు.

ఈనెల 23 వ తేదీ నుంచి బొంబాయిలో జరుగనున్న బదవ టెస్టులో ఇండియా జట్టులో ఈ క్రింది వారి నుంచి ఎన్నుకుంటారు.

ఎం.ఎ.కె. పటౌడీ (కెప్టెన్), ఎస్. ఎం. గవాస్కర్, ఎస్. వెంకటరాఘవన్, ఎస్. ఎం. ఇంజనీర్, ఇ. ఎ. ఎస్. ప్రసన్న, బి. ఎస్. బేడి, బి. ఎస్. చంద్రశేఖర్, మదన్‌లాల్, కె. ఘవ్రీ, జి. ఆర్. విశ్వనాథ్, ఎ. డి. గైక్వాడ్, ఆలోక్ మన్‌కడ్, ఎస్. ఎం. హెచ్. కిర్మానీ, ఇ. డి. సోల్కర్, బ్రిజేష్ పటేల్.

ఫైనల్ టీమును మ్యాచ్ రోజున ప్రకటిస్తారు.

"వెస్టిండీస్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌లో మార్పులేదు"

వెస్టిండీస్ జట్టు ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌లో మార్పు వుండదని జట్టు మేనేజరు అలెగ్జాండర్ తెలియచేశారు.

దక్షిణ బొంబాయిలో అగ్నిప్రమాదం

కోటి రూపాయల ఆస్తి నష్టం

బొంబాయి, జనవరి 16— దక్షిణ బొంబాయిలోని 'రే' రోడ్‌లోగల టింబర్ డిపో, దానిచుట్టుపట్ల వర్క్‌షాపులలోనున్న ఇనుపం జరిగిన అగ్ని ప్రమాదంలో కోటి రూపాయల విలువైన ఆస్తి దగ్ధమైంది.

12 ఫైర్ ఇంజన్లు మూడు గంటలసేపు హోరాహోరీ కృషిచేసి మంటలను ఆర్పగల్గాయి. జననష్టం లేదని అగ్నిమాపక దళం అధికారులు తెలిపారు.

అక్టోబర్‌లో ప్రెసిడెంట్ ఫోర్డ్ ఇండియా రాక

వాషింగ్టన్, జనవరి 16— అర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొన్న ఇక్కడ అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్‌ను కలుసుకొని ఉభయులకు సంబంధించిన సమస్యల గురించి, వర్తమాన దేశాలకు సంబంధించిన అంశాల గురించి చర్చలు జరిపారు.

వచ్చే అక్టోబరులో ప్రెసిడెంట్ ఫోర్డ్ ఢిల్లీ సందర్శించాలని సంకల్పించినట్టు డాక్టర్ కిసింజర్ ధ్రువీకరించారు.

ఇండో-అమెరికన్ జాయింట్ కమిషన్‌ను సార్థకమైనంతగా విస్తృతాత్మకంగా చేసే విషయం కూడా వీరు చర్చించారు. ఈ కమిషన్ మొదటి సమావేశం మంత్రుల స్థాయిలో మార్చి 14వ తేదీన వాషింగ్టన్‌లో జరుగుతుంది.

30 నిమిషాలపాటు జరిగిన ఈ చర్చలలో ఇండియాకు అయిదు లక్షల టన్నుల గోధుమను సరఫరాచేసే విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది.

వర్తమాన దేశాలకు సంబంధించి నిబంధనలను పరిశీలించాలని శ్రీ సుబ్రహ్మణ్యం కోరినట్లు తెలుస్తున్నది.

ఈ చర్చలలో వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ భారత ఆర్థిక కార్యదర్శి శ్రీ ఎం. జి. కౌల్ కూడా పాల్గొన్నారు.

యూరోపియన్ కామన్ మార్కెట్ దేశాలకు జోరు ఎగుమతులు

బ్రస్సెల్స్, జనవరి 16— యూరోపియన్ కామన్ మార్కెటు దేశాలకు జరుగుతున్న ఎగుమతులకు సంబంధించిన ఒప్పందాన్ని జరుగుతున్న చర్చలలో గణనీయమైన పురోగతి కలదని ఉభయపక్షాలవారు తెలుపుతున్నారు.

నాల్గురోజులుగా జరుగుతున్న చర్చలలో లోటుమిదేశాల సంక్షేమం, ఇండియాకు మధ్య విషయాలు బాలారిష్టం తగ్గినట్టు వారు చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల పై అవినీతి ఆరోపణ

74212.

హైదరాబాద్, జనవరి 16— దక్షిణ మధ్య రైల్వేలో ఉద్యోగులపై అవినీతి ఆరోపణల దర్యాప్తు పరిశీలనగా ఒకరిని తొలగించారు. ఇద్దరికి హోదా, వేతనం తగ్గించారు. 12 మందికి ఇంక్రిమెంట్లు నిలిపివేశారు. మరి ఇద్దరికి స్వల్పంగా శిక్షలు విధించారు.

విజయ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

ఫ్యాక్టరీ : గంగూరు

కార్మిక సమ్మెను గురించిన వాస్తవములు

ది. 20-1-1974వ తేదీన హైదరాబాదు సచివాలయ కమిటీ హాలులో గౌరవనీయులైన కార్మిక శాఖామాత్యులు శ్రీ ఎల్. లక్ష్మణదాసుగారి అధ్యక్షతన జరిగిన త్రైపాక్షిక సమావేశము దాని తదుపరి చర్చల ఫలితంగా రాష్ట్రములోని పత్తిమిల్లులలోని వేతన ప్రమాణములను పని భారము వగైరా అన్ని విషయములను చర్చించి పరిష్కరించుటకు ఒక కమిటీని నియమించుటకు ఒప్పందము కుదిరినది. సదరు కమిటీలో కార్మిక ప్రతినిధులు, మేనేజుమెంటు ప్రతినిధులు చెరిసగముగా వుండునట్లు కార్మిక శాఖామాత్యులు అధ్యక్షులుగా వుండునట్లును అంగీకారము కుదిరినది. కార్మిక, యాజమాన్య ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయము కుదరనపుడు కార్మికశాఖా మాత్యుని పరిష్కారము తుది పరిష్కారముగా అంగీకరించుటకుగాను ఒప్పందము కుదిరినది. సదరు ఒప్పందము ప్రకారము ప్రభుత్వమువారు కార్మిక యాజమాన్యముల తరఫున చెరి ఎనుమందుగురు ప్రతినిధులతోను కార్మిక శాఖామాత్యులు అధ్యక్షులుగను కమిటీని నియమిస్తూ నోటిఫికేషను జారీ చేసారు.

సదరు కమిటీ వారు 2/3-4-74 న సమావేశమై కొంత చర్చల నిమ్మట ప్రథమంగా యూనిట్ లెవలులో ఒప్పందములు కుదుర్చుకొనుటకు అవకాశము ఇవ్వవలెననే అంశంపుతో అట్టి ఒప్పందములకు కొన్ని మార్గదర్శక సూత్రములను ఏకగ్రీవంగా నిర్ణయించిరి. సదరు సూత్రములను శ్రీ లేదు కమిషనరుగారు, సంబంధించిన వారందరికి పత్రికాముఖంగా ఈరోజే పంపిరి. సదరు మార్గదర్శక సూత్రముల సారాంశము ఈ దిగువ ఇవ్వబడినది:

31-12-73 న వున్న Total Pay Packet (Wages and D. A) (1)		1-1-78 తేదీ నాటికి చేరవలసిన Total Pay packet (2)
రూ.		రూ.
200/- వరకు	—	275/-
201/- నుంచి 250/- వరకు	—	300/-
251/- అంతకు పైన	—	350/-
కాంపోజిట్ మిల్స్	—	250/-

మేనేజుమెంటువారు, యూనియన్ వారు పైచెప్పిన సూత్రములు దృష్టిలో వుంచుకొని సదరు మొత్తములను 5 సంవత్సరాలకు మించని వ్యవధిలో అంతర వారీగా చెల్లించునట్లు ఏర్పాటు చేసుకోవలెను.

పైన నిర్దేశింపబడిన పెరుగుదలలు యావత్తు కడుపుభత్యములోనే వుండునట్లు చూడవలెను.

15 రోజుల లోపల అనగా 18-4-75 లోపల అగ్రిమెంట్లు కుదరని మిల్లులలో ఈ దిగువ విధముగా తాత్కాలిక సహాయము ఇవ్వవలెనియు అట్టి తాత్కాలిక సహాయము తదుపరి నిర్ణయింపబడే మొత్తములో నుండి మినహా చూసుకొనవలసినదిగాను కోరడమైనది.

Total Pay Packet (Wages and D.A.)	Interim relief (తాత్కాలిక సహాయము)
నెల 1 కి రూ. 150/- వరకు	రూ. 20/- నెల 1 కి
" రూ. 151/- నుంచి 250/- వరకు	రూ. 15/- "
" రూ. 251/- అంతకుపైన	రూ. 10/- "

ఈ పై తాత్కాలిక సహాయము 1-1-74 నుండి ఇవ్వవలెను. అట్లు ఒప్పందములు కుదరని పందర్భము అయితే కార్మికులకు సదరు చేయవలసిన అన్ని మినహాయింపులకు బద్ధిస్తే వరకు కమిటీ పని చేయుగలదు.

పై ఏకగ్రీవ నిర్ణయము ప్రకారము యూనియన్ ప్రతినిధులు అన్నివిధాల ఇచ్చిన సహకారము గలదని హామీ ఇచ్చిరి.

విజయ్ స్పిన్నింగ్ మిల్సు సదరు మార్గదర్శక సూత్రములను అంగీకరించిన మిల్సులో ఒకటి. విజయ్ స్పిన్నింగ్ మిల్సులో తాత్కాలిక సహాయము 1-1-1974 నుండి కాక అంతకు పూర్వమే 1-9-73 నుండి ఇవ్వబడినున్నది. పై సూత్రముల ప్రకారం విజయ్ స్పిన్నింగ్ మిల్సువారు ఇవ్వవలసిన తాత్కాలిక సహాయము నెల 1కి రూ. 20/-లు అయినా నెలకు రూ 25/-లు ఇవ్వబడుచున్నది. సదరు సూత్రముల ప్రకారం 1-1-74 నుంచి రూ. 155/- లను, 1-1-75 నుంచి రూ. 185/-లును, 1-1-76 నుంచి రూ. 215/-లును, 1-1-77 నుంచి రూ. 245/-లును, 1-1-78 నుంచి రూ.275/-లును మొత్తము Pay Packet గా ఇవ్వవలసియున్నది.

సదరు సూత్రములప్రకారం అన్ని కార్మికసంఘాల అనుబంధ యూనియన్లు కలిగిన D. B. R. Mills లోను, కడుపటి సూర్యలక్ష్మీ మిల్సు, తెలంగాణా స్పిన్నింగ్ మిల్సు, గంగకల్లు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు ఒప్పందములు కుదుర్చుకున్నవి. రాజకీయ కారణములవల్లను, యూనియన్ల మధ్య యున్న విభేదములవల్లను, I. N. T. U. C. వారి ఆధ్వర్యముక్రింద జరిగిన ఒడంబడికలను A. I. T. U. C. (cpi)వారు ఆక్షేపించసాగిరి. మరన్ని తదుపరులైన శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్సులో రికగ్నైజ్డ్ యూనియన్ వారిచే ఏర్పాటు చేసుకోబడిన ఒప్పందమును దుయ్యబట్టుచూ కమ్యూనిస్టుపార్టీవారు కరపత్రములను పంచిరి. వాటికి మెజారిటీ యూనియన్ వారు బదులు కరపత్రములను చేయుచుండగిరినది. తదుపరి 22-3-74న గౌరవనీయులైన మంత్రిగారి సమక్షములో పై విషయములను గురించి కొంత చర్చ జరిగిన అనంతరము కమిటీవారు ఈ దిగువ విధముగా తీర్మానించిరి. కమిటీ సభ్యులు తమకు పంపించిన అగ్రిమెంట్ కాపీలన్నింటిని పరిశీలించి మార్గదర్శక సూత్రములకు అనుగుణ్యముగా లేనివని తలచినచో అగ్రిమెంట్లు పైన కమిటీ కార్యదర్శిగారికి ప్రాతపూర్వకముగా పంపవలసినదనిన్నీ, అందుమీదట కమిటీ చర్చించగలదనిన్నీ తీర్మానించబడినది. కాని ఇప్పటివరకు ఎ అగ్రిమెంటును గురించిగాని, ఏ మేనేజుమెంటుగాని కమిటీ కార్యదర్శిగారికి ఎట్టి అక్షేపణ వ్రాయలేదు. తరిగి 24-12-74 వ తేదీన మూడవ కార్మిక శాఖామాత్యుల అధ్యక్షత క్రింద తిరిగి కమిటీ సమావేశమైనది. కమిటీని March అఖరువరకు పొడిగించుటకు తీర్మానించడమైనది. మీటింగ్ అనంతరము కమిటీ కార్యదర్శిగారైన డిప్యూటీ కమిషనరు శ్రీ దారిగారు కార్మిక ప్రతినిధులలో ఒకరైన శ్రీ అమోలక్‌రామ్ గారు, యాజమాన్యములో ఒకరైన శ్రీ బాలవీర రాఘవయ్యగారు సమావేశించి ది. 27-12-74 న హైదరాబాదులో కమిషనరుగారి ఆఫీసులో చర్చల నిమిత్తం సమావేశము అగుటకు నిర్ణయించుకొనిరి.

3-4-74 న మార్గదర్శక సూత్రములు నిర్ణయింపబడగా అప్పటికే విజయ్ స్పిన్నింగ్ మిల్సులో తాత్కాలిక సహాయము కమిటీ నిర్ణయానికంటే హెచ్చుగా ఇవ్వబడుచుండగా సదరు మిల్సులోని కమ్యూనిస్ యూనియన్‌వారు ఆందోళన ప్రారంభించి 1-3-74 న రిలే నిరాహారదీక్ష సాగించిరి. కార్మికులకు 5 సంవత్సరాలలో పెంచవలసిన రూ. 275/-లు తక్షణమే ఇవ్వవలెననియు మొదలగు నివేదికలైనట్టిన్ని మార్గదర్శక సూత్రాలకు విన్నవించిన్నీ కోర్కెలను ప్రచారము చేయసాగిరి. అందుపై మేనేజుమెంటువారు రెండు యూనియన్ల వారిని కలసి వారి వారి రాష్ట్ర నాయకులున్నూ, కమిటీలో సభ్యులున్నూ అయిన శ్రీ సంజీవరెడ్డి, శ్రీ గంగాధరరావుగార్లను సంప్రదించుకొని రాయబారములకు రావలసినదని పిలుపు ఇచ్చిరి. అందుపై సర్వశ్రీ ఎమ్. రామచంద్రరావు, కె. మల్లికార్జునరావు గార్లు హైదరాబాదు వచ్చి శ్రీ సంజీవరెడ్డిగారు, గంగాధరరావుగారు, మిల్సు చైర్మన్ శ్రీ బాలవీర రాఘవయ్యగార్లతో సంభాషణలు జరిపిరి. రెండు యూనియన్ల ప్రతినిధులతో శ్రీ సంజీవరెడ్డిగారు, తానును, శ్రీ గంగాధరరావుగారున్ను ముందుగా కలసి మాట్లాడుకొని తదుపరి మేనేజుమెంటు వారితో మాట్లాడిన దాగుండునని సూచించినట్లు, అందుకు శ్రీ గంగాధరరావుగారు తాను రానియెడల శ్రీ అమోలక్‌రామ్‌గారిని పంపుకు పంపగలనని చెప్పినట్లున్నూ, శ్రీ అమోలక్‌రామ్‌గారు తనకు తీరదని చెప్పినట్లున్నూ అందుమీద శ్రీ సంజీవరెడ్డిగారు యూనియన్ ప్రతినిధులతో శ్రీ గంగాధరరావుగారితోనే రాయబారము జరిపించవలసినదని పిలుపు ఇచ్చినట్లు యూనియన్ ప్రతినిధులు చెప్పియున్నారు. ఆ ప్రకారం శ్రీ గంగాధరరావుగారితో మేనేజుమెంటువారు రాయబారము జరిపినారు. ఒక్క విషయము తప్ప అనగా కొంతమంది కార్మికుల వర్సనల్ అలవెన్సు విషయము మినహా అన్ని విషయములలోను ఒక అంగీకారమునకు రావడము సదరు చర్చలను ముసాయిదా రూపములో తయారు చేయవలసినదని చైర్మన్‌గారిని శ్రీ గంగాధరరావు కోరడము. అట్టి ముసాయిదా వెప్పెండు మీటింగులో శ్రీ గంగాధరరావుగారు విజయ్ స్పిన్నింగ్ మిల్సు ఆఫీసునుంచి తీసుకొని వెళ్ళడము జరిగినది. తదుపరి ఆ విషయము ఎమీ తేల్చక అనేక క్రొత్తక్రొత్త వివాదములను లేవనెత్తి అట్టి అన్ని వివాదములను కమిటీకి నివేదించే ఎంత కమిటీ తుది నిర్ణయమునకు ఉభయులము బద్ధులము కావచ్చునని చెప్పినప్పటికి వినక కేవలము తప్పనిరుద్ధమైన ఒత్తిడులతో మేనేజుమెంటును లొంగదీయవలెనని దురుద్దేశపూర్వకముగా 6-11-74 నుంచి రిలే నిరాహారదీక్ష ప్రారంభించి నవంబరు నెలాఖరువరకు సాగించి తదుపరి విరమించిరి.

పై చెప్పిన ప్రకారం 27-12-74 జాయింట్ సమావేశమునకు మేనేజుమెంటువారు వెళ్ళగా 26-12-74వ తేదీ అర్ధరాత్రి నుంచి నోటీసు లేకుండా అకస్మికంగా సమ్మె ప్రారంభించిరి. సమ్మెలో పాల్గొనక హాజరైన కార్మికులను కర్రలతో కొట్టి భయభ్రాంతులను చేసిరి. ది. 4-1-75న గుంటూరులో డిప్యూటీ లేబరు కమిషనరుగారి ఆఫీసులో జాయింటు సమావేశము ఏర్పాటు చేయబడినది. సదరు డిప్యూటీ కమిషనరుగారు కూడ సమ్మె విరమింపవలసినదిగా సలహా యిచ్చిరి. తదుపరి 6-1-75న శ్రీ కమిషనరుగారు తమ హైదరాబాదు ఆఫీసులో జాయింటు సమావేశము ఏర్పాటు చేసిరి. కొంత చర్చ జరిగిన పిదప సమ్మెను విరమించవలసినదిగా వారుకూడ సలహా చేసిరి. అయినను సమ్మెను విరమించక పై చెప్పు మేనేజుమెంటువారే అందరి సలహాలను త్రోసిపుచ్చినారని దుష్ప్రచారము చేయుచూ, చట్టవిరుద్ధమైన సమ్మెను కొనసాగించుచున్నారు.

కొందరు కార్మికులు, ఇతరులు చేయుచున్న దుష్ప్రచారములను నమ్మవలదనియు, వాస్తవమును తెలుసుకొన నలిలషించు పిద్దలకు అన్ని వివరములు సమర్పించుటకు మేనేజుమెంటువారు ఎల్లవేళా సిద్ధముగా వున్నారని విన్నవించుకొనుచున్నాము.

విజయ్ స్పిన్నింగ్ మిల్సు మేనేజిమెంటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము : పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

రహదార్లు - భవనముల శాఖ - రేవుల పాట

వేలం నోటీసు

ఈ క్రింది షెడ్యూలులో వివరించిన ప్రకారము 1890 మద్రాసు కెనాల్స్ అండ్ పబ్లిక్ ఫెరీస్ అక్టు II యందలి నిబంధనల ప్రకారము తేదీ 1-4-1975 నుండి 31-3-1976 వరకూ ఒక ఏడాదికాలము భీమవరం P. W. D. (R&B) స్పెషలు డివిజన్‌లో వి ఈ క్రింది షెడ్యూలులో వివరించిన పెరీస్ వద్దనుండుకము వసూలు చేయు హక్కులను బహిరంగ వేలములో విక్రయించబడును. ఈ పెరీలకు సంబంధించిన పూర్తి వివరములు గల వివరములను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, P. W. D (R&B) స్పెషలు డివిజను భీమవరం వారి ఆఫీసువద్ద వేళలో పొందవచ్చును. చెల్లింపవలసిన ధరావతు సొమ్ము మరియు కావలసిన మోషుంబరి సర్టిఫికెట్లు వివరములు ఆయా పెరీకి ఎదురుగా గుర్తింపుండి యున్నవి. పాటలో పాల్గొనవలసిన వారందరు వేలం కాలమందు తమ మోషుంబరి సర్టిఫికెట్లు దాఖలుచేయవలెను.

షెడ్యూలు

క్రమ సంఖ్య	పెరీ పేరు	అంచనా వేయబడిన సొమ్ము	ధరావతు సొమ్ము		అంచనా వేయబడిన సొమ్ము	ధరావతు సొమ్ము	ధరావతు సొమ్ము	
			తలవారీ లేక డిమాండు డ్రాఫ్టు ద్వారా	బ్యాంకు గ్యారంటీ ద్వారా	చెల్లింపవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వివరములు	అంచనా వేయబడిన సొమ్ము	ధరావతు సొమ్ము	
1.	మాధవాయవాలెం-నర్సాపురం తాలూకా	1,00 000	12-2-75 ఉ॥11-00 గంటలకు	10,000	1 00,000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము (R&B) భీమవరం	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కాని వారి అనుమతి పొందిన అతని ప్రతినిధి	-డిటో-
2.	కోడేరు-నర్సాపురం తాలూకా	20 000	-డిటో-	2 000	15,000	-డిటో-		

(సం) పి. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి)
స్పెషల్ డివిజన్, భీమవరం

13/Advt/75/2-1-75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-ప్రజాపనుల విభాగము, రహదార్లు-భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదార్లు-భవనములశాఖ వారి కార్యాలయము, కర్నూలు-2

చిట్ టెండరు నోటీసు

నెం. 7/74-75 తేదీ : 19-12-74

ఈ దిగువ కనబరచిన పనులకు "లమ్ సమ్" కంట్రాక్టు పద్ధతిపైన సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదార్లు-భవనముల శాఖ, 'బి' క్యాంపు, కర్నూలువారిచే సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా పనుల శాఖలో తమకుగుణమైన తరగతులలో నమోదు చేయించుకొనబడిన కంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంట్రాక్టర్లనుండి క్రింద 8 వ కాలమునకు కనబరచిన కంట్రాక్టర్లనుండి 6-2-1975 వ తేదీ సాయంత్రము 3-00 గంటలవరకు (హైదరాబాదు కాలమానం ప్రకారము) తీసుకొనబడును. అదే రోజున 3-30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచేగాని, వారి తరుపువారిచేత గాని తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ప్రతిపు ధరావత్తు సొమ్ము: తలవారీ లేక డిమాండు డ్రాఫ్టు ద్వారా	ప్రతిపు ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ ద్వారా	ధరావతు సొమ్ము చెల్లింపవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వివరములు	అంచనా వేయబడిన సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్ల తరగతి
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	బెవరస్ కేవ్‌కామరిన్ రోడ్డు జాతీయ రహదారి 7 లో 148/1 (అనంతపూరి జిల్లా)వ మైలు లోని వంతెనకు అప్రోచ్ రోడ్డు చేయుటకుగాను	1800	1200	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాతీయ రహదారుల డివిజన్ ఆఫీసు గుత్తి	52-18	3 నెలలు	మూడవతరగతి మరియు అపైతరగతులు మరియు అనుభవముగల కంపెనీల నుండి
2	గూడూరు-పెమ్మిగానూరు రోడ్డులోని బేలగలుగ్రామము 21/1వ మైలు (కి॥ మీ 4/2) వద్ద బైపాస్‌రోడ్డు వేసి పెటలింగు చేయుటకుగాను	2000	1700	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహదారులు, భవనముల శాఖ కర్నూలు	52-18	3 నెలలు	— డిటో —

6 వ కాలములో ఉదహరించిన ఆయా పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూళ్ళ కొరకుగాను 5 వ కాలములో కనబరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కాతాకు "882 ప్రజాపనుల రిమిటెన్స్ 111-అదర్ రిమిటెన్స్", జమలో ఆంధ్రప్రదేశ్ ప్రజాపత్యము ట్రెజరీలో జమకట్టి సదరు చలాను వారి దుఖాస్తులతో తప్పక జతపరచవలయును. 5 వ కాలములో కనబరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర కట్టబడిన క్రాసు డిమాండు డ్రాఫ్టులు, పోస్టల్ ఆర్డర్లు కూడ టెండరు షెడ్యూలు ఖరీదు మినహాయించి అంగీకరించబడును. "కాష్ డిపాజిట్లు" కాని మరి ఏ ఇతరమైన డిపాజిట్లుకాని అంగీకరించబడవు. ఏ పరిస్థితులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూలు పైకము వాపసు చేయబడదు.

2. పై నుదహరించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూళ్ళు కొరకుగాను 27-1-75 వ తారీకున సాయంత్రము 5-00 గంటల వరకు స్వీకరించబడును. పై తరువాత వచ్చిన దరఖాస్తులు గమనించబడవు.

3. అర్హతగల దరఖాస్తులకు 30-1-75 వ తారీకు నుండి 3-2-75 వ తారీఖు వరకు ఆఫీసు పనిచేయుకాలములో టెండరు షెడ్యూళ్ళు ఇవ్వబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టులో పంపగోరు దరఖాస్తుదారులు తమ దరఖాస్తులతో 25 సెం.మీ. × 40 సెం. మీటర్ల సైజు స్వంత చిరునామాతో అతికించిన తపాలా బిళ్ళలు అంటించిన కవరును జతపరచవలయును. తపాలా ద్వారా పంపిన టెండరు షెడ్యూళ్ళు చేరకపోవుటకుగాని, ఆలస్యముగా చేరినగాని, సూపరింటెండింగ్ ఇంజనీరు బాధ్యులుకారు.

4. 3 వ కాలములో తనకరచిన ప్రతిపు ధరావత్తు సొమ్ము "8-13 సివిల్ డిపాజిట్స్—1 రెవిన్యూ డిపాజిట్స్"కు ఆయా పనుల కెదురుగా 5వ కాలములో పైన సూచించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కాతాకు జమకట్టవలయును. క్రాసు డిమాండు డ్రాఫ్టులు కూడ అంగీకరించబడును. చెక్కులు గాని, మరియు యే ఇతర డ్రాఫ్టులుగాని అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటీ ద్వారా 4వ కాలములో జమపరచవలసిన సొమ్ము క్రాసు డిమాండు డ్రాఫ్టు రూపేణా ప్రతిపు ధరావత్తు కట్టిన రీతిగాన జమ పరుచవచ్చును.

5 అలాగ్యంగా కాని, ప్రతిపు దరావత్తు లేకుండా గాని సమర్పించబడిన టెండర్లు అచ్చిరముగా నిరాకరించబడును.

6 సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రజాపనుల రహదార్లు భవనముల శాఖ కర్నూలువారు ఏ టెండరు అయినను, అన్ని టెండర్లను ఏ కారణము నుదహరించకయే నిరాకరించుటకు సర్వాధికారము కలిగి యున్నారు

(సం) పి. వెంకన్న,
సూపరింటెండింగ్ ఇంజనీర్, (ఆర్ & బి.) సర్కిల్,
కర్నూలు.

13/Advt/7 /15-1-75

ఆంధ్రజ్యోతి

వర్గీకృత ప్రకటనలు

కావలెను

బాజా కోడిగ్రుడ్లు విజయవాడలో ఇంటింటి వద్ద విక్రయించుటకు 100/-రూపాయలు ధరావత్తు కట్టకలిగిన "సేల్స్‌గర్ల్స్" కావలెను. 22-1-75 తేదీలోపల స్వయంగా రు. 1/-కట్టి చరభాస్తులు పొందవచ్చును.
మణి ఎగ్ డిస్ట్రిబ్యూటర్స్,
C/o బాలాజీ పౌల్ట్రీ ఎంటర్ ప్రైజెస్,
బాలాజీ నగర్, కొత్తపేట పోస్టు.

ప్రకటన

వి. వి. సి. డిపాజిట్ స్కీము వారి జనవరి నెల డ్రా ఫలితాలు : 0355, 0553, 2234, 0098,

పాక్, ఇండియాల మధ్య నౌకారవాణా పునరుద్ధరణ

ఫిబ్రవరి 15నుంచి అమలులోకి రాగల విధంగా ఒప్పందంపై ఢిల్లీలో అధికారుల సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 16— భారత, పాకిస్తాన్‌ల మధ్య నౌకారవాణా పునరుద్ధరణకు సంబంధించిన ఒక ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

సమాన, సార్వభౌమ ప్రతిపత్తి, పరస్పర ప్రయోజనం అన్న సూత్రాలపై భారత, పాకిస్తాన్‌ల మధ్య నేరుగా నౌకారవాణా సర్వీసులను, పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలను ఫిబ్రవరి 15 నుంచి గైకొంటారు.

షిప్పింగ్, టూరిస్టు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, భారత ప్రతినిధివర్గం నాయకుడు అయిన శ్రీ ఎం. రామకృష్ణయ్య, పాకిస్తాన్ కమ్యూనికేషన్లశాఖ కార్యదర్శి, పాక్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కె. టి. కిద్వాయ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

భారత దేశానికి చెందిన వాణిజ్య నౌకలు పాకిస్తాన్ రేవులలో ప్రవేశించడానికి, పాకిస్తాన్ వాణిజ్యనౌకలు భారతదేశం రేవులలో ప్రవేశించడానికి ప్రస్తుతంవున్న ఆంక్షలను రద్దు చేసేందుకు, సమాన, సార్వభౌమ ప్రతిపత్తి, పరస్పర ప్రయోజనం సూత్రాలపై రెండు దేశాల మధ్య నేరుగా నౌకా సర్వీసులను పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలను ఈ ఒప్పందం కింద ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ఉభయ ప్రభుత్వాలు గైకొంటాయి.

నౌకా సర్వీసుల నిర్వహణకు సంబంధించి అంశాలను సమన్వయపరిచేందుకు ఇండియా, బొంబాయిలోని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్‌ను, పాకిస్తాన్, కరాచీలోని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్‌ను నామినేట్ చేశాయి

పరస్పర సంప్రతింపుల ద్వారా సర్వీసుల నిర్వహణ వివరాలను నిర్ణయించేందుకు తమ, తమ దేశాలకు చెందిన షిప్పింగ్ కంపెనీలకు వీరు నామినేట్ చేస్తారు. ఇందుకుగాను రెండు దేశాలకు చెందిన షిప్పింగ్ కంపెనీల ప్రతినిధులు సాధ్యమైనంత త్వరలో సమావేశమౌతారు.

ఉభయ దేశాలకు చెందిన నౌకలను, వాటి సిబ్బందిని, వాటిలోని సరకులను రెండు దేశాలలోని రేవులలో ప్రవేశించేందుకు అనుమతిస్తారు. వారి ప్రవేశం, బస మొదలైన విషయాలలో, సరకు ఎత్తడం, దింపడం విషయాలలో దక్కని సౌకర్యాన్ని వైఖరిలో వ్యవహరించడం జరుగుతుంది.

రెండు దేశాల మధ్య నౌకా సర్వీసులకు సంబంధించిన అన్ని బిల్లులు, చెల్లింపులను, ఆయా దేశాలలో అమలులో వున్న విదేశ మారకద్రవ్యం నిబంధనలకు లోబడి యాపాయలలో సర్దుబాటు చేయడానికి అనుమతిస్తారు.

ఈ ఒప్పందం అమలుకు సంబంధించిన అత్యవసర సంప్రతి పూర్తయిన తరువాత, ఉభయ దేశాలకు చెందిన నౌకలు గుర్తు వ్యక్తులకు త్వరితగతిన వీసాలు మంజూరు చేస్తారు.

రెండు దేశాల మధ్య సరకుల రవాణాకు ఈ ఒప్పందం ఎలా మినహాయింపు. ప్రయోజకులు రాక పోకలకోసం ఉద్దేశించినట్లదికాదు.

1965 లో సంభవించిన యుద్ధానికి దాదాపు భారత, పాకిస్తాన్‌ల మధ్య కలబడిపోయిన నౌకల రవాణా ఈ ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి 15 నుంచి పునరుద్ధరించబడుతుంది.

సిమ్లా ఒప్పందానికి అనుగుణంగా ఈ ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.

విజయవాడలో అఖిల భారత తెలుగు సాంస్కృతిక మహాసభలలో ప్రసంగిస్తున్న డాక్టర్ దెబవాడ గోపాలరెడ్డి

మంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి ప్రకటన

తెలుగు సాంస్కృతిక సభల లక్ష్యం: విజయవాడ సభలో శ్రీభాట్టం వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 16— ఇటీవల ఇద్దరు మంత్రుల మధ్య జరిగిన వివాదాలపై నేడిక్కడ పత్రికా విలేకరులు ప్రశ్నించగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఇలా ప్రకటించారు.

"సంకుచితమైన ఈర్ష్య, వ్యక్తిగత విద్వేషాలు నాకు అలవాటు లేదు. నేను ఎవరిమీద ఆరోపణలు చేయలేదు. సంకుచితమైన అంశాలపై వివాదాన్ని లేవనెత్తలేదు.

"నేను రోజుకు 18 గంటలు పని చేస్తాను. పని సందర్భాలలో నేను దుష్ప్రచారాలకు గురైనా కూడా తిరిగి అలాంటి ప్రచారాలకు దిగేందుకు నాకు సైమ్ కూడా వుండదు. బలహీన వర్గాలకు నేను చేయవలసింది బాల పుష్పం సమాజం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలనుంచి దృష్టి మళ్ళించడమే.

"దురదృష్టకరమైన అర్థంలేని వివాదంలో పత్రికలు నా పేరు ఉపయోగించినందుకు నేను విచారిస్తున్నాను".

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 16— ప్రపంచ తెలుగు మహాసభలు మన సాంస్కృతిక ఔన్నత్యాన్ని బాగుపరచనివి, వాటికి రూపకల్పన చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని అఖిల భారత తెలుగు సాంస్కృతి కోత్సవాల ముగింపు సభలో మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

సాంస్కృతికోత్సవాలను నిర్వహించడంవల్ల రాష్ట్రం మొత్తంమీద తెలుగు వెలుగు నాంది పలికినట్లయ్యిందని, మన పూర్వ ఔన్నత్యాన్ని పాదిపండడం ఎంతైనా అవసరమని అన్నారు.

తెలుగుదనం మాట్లాడే ప్రతిపౌరుడు ఒకే కుటుంబానికి చెందినవారు అనే భావన ఈ సాంస్కృతికోత్సవాల నిర్వహణవల్ల ఏర్పడగలదని ఆయన పేర్కొన్నారు.

కోస్తా జిల్లాల అఖిల భారత తెలుగు సాంస్కృతికోత్సవాలు నేటితో ఇక్కడ ముగిసినాయి.

ముగింపు సభకు ఆహ్వాన సంఘ అధ్యక్షులు, జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.

తొలుత శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు.

జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ పిడుపర్తి రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

నేటి ఉదయం శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని అష్టావధానం జరిపారు.

నిన్న ఉదయం కవి సమ్మేళనం జరిగింది సమ్మేళనానికి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వానమామలై వరదాచార్య, తెన్నేటి సూరి, దాశరథి, ఉత్పల సత్యనారాయణాచార్య, పేర్ దావూద్, గజల్ మల్లారెడ్డి కొలకలూరి ఇనాక్ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

సాయంత్రం జరిగిన సదస్సుకు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు

తెలంగాణా ఎలుకుంటలు అనే అంశంపై శ్రీమతి పి. యశోదారెడ్డి కథలు, ప్రయోజనం అనే అంశంపై శ్రీ కొడాలి అదిశేషయ్య ఆంధ్ర నాటకరంగం, ఆధునిక ప్రక్రియలు అనే అంశంపై శ్రీ ఎ. ఆర్. కృష్ణ, శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు.

నిన్న రాత్రి శ్రీ భావంతరావు బృందం దట్టుల నృత్యాన్ని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం వారు రామ నాటకాన్ని ప్రదర్శించారు.

నేటి రాత్రి శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ నవల ఆధారంగా మాలపల్లి జీవనాటకాన్ని హైదరాబాద్ నవరస నాట్య బృందం వారు ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననల నందుకొన్నారు.

గుజరాత్‌లో కొత్తగా అడ్‌హాక్ పి.సి.సి. ఏర్పాటు

త్వరలో కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 16— మిస్ కుముద్‌బెన్ జోషీ కన్వీనర్‌గా వున్న గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ స్థానే మరింత విస్తృత ప్రాతినిధ్యంపై ఏర్పాటు చేసిన అడ్‌హాక్ కమిటీని ఏర్పరుస్తారు.

కొత్త అడ్‌హాక్ కమిటీని గురించి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా, కొత్త పి. సి. సి. అధ్యక్షులు శ్రీ మహావీర్ సింగ్ సోలంకితో చర్చలు జరుపుతున్నారు.

ఈ చర్చల తరువాత కొత్త పి. సి. సి. అడ్‌హాక్ కమిటీని గురించి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువా త్వరలో ప్రకటిస్తారు. తుది ప్రకటన జరిపేముందుకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువా ప్రధాని ఇందిరా గాంధీతో చర్చిస్తారు.

కొత్త పి. సి. సి. లో సీనియర్ నాయకులు శ్రీ మనుభాయ్ షుక్లా, శ్రీ కాంతిలాల్ ఘియా శ్రీ రతుభాయ్ అదాని ప్రభృతులు వుండవచ్చు.

ఉత్తర పాకిస్తాన్‌లో భూ ప్రకంపనాలు

రావల్పిండి, జనవరి 16— భూకంపంలో సుమారు 5,000 మంది ప్రజలు మరణించిన సంఘటన తరువాత 18 రోజులకు కూడా ఉత్తర పాకిస్తాన్‌లోని భూకంపనాలకు గురైన ప్రాంతంలో భూమి కంపిస్తూనే వుంది.

కడచిన 24 గంటలలో అయిదుసార్లు భూమి కంపించింది. కొండలపై నుంచి రాళ్ళు దొర్లివచ్చాయి. అయితే ఎవరికీ గాయాలు తగలలేదు.

"పశ్చిమాసియాలో సైనిక జోక్యం సంభవమే"

అమెరికా రక్షణ మంత్రి ఉద్ఘాటన

వాషింగ్టన్, జనవరి 16— పశ్చిమాసియాలో పెట్రోలు సమస్యపై సైనిక జోక్యం సంభవమే అమెరికా రక్షణ మంత్రి షెసింగర్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

అయితే, అలా జోక్యం చేసుకోవడం "అత్యంత అసాధారణ పరిస్థితులలో మాత్రమే సంభవ"మని కిసింజర్ చేసిన వ్యాఖ్యానాన్ని పునరుద్ఘాటించారు.

అమెరికా ఆర్థిక వ్యవస్థ నశించనంతవరకు పరిస్థితి సైనిక జోక్యం సంభవమని, అలాంటి పరిస్థితి ఏర్పడకపోవడం లేదని కూడా ఆయన అన్నారు.

సైనిక దళాల గమనం వ్యూహాలనుబట్టి ఈ అంచనా వేయడం జరుగుతున్నది.

చైనా ఉపప్రధాని కాలధర్మం

టోక్యో, జనవరి 16— చైనా ఉపప్రధాని లిన్-పియావ్-యన్ అస్వస్థతతో మరణించినట్లు జపాన్‌కు చెందిన క్యోడో వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

పీకింగ్‌నుంచి వెలువడిన వార్తను ఆ సంస్థ ప్రచురించింది.

చైనా ఉప ప్రధాని వయస్సు 78 సంవత్సరాలు.

చైనా విదేశాంగశాఖ ప్రకటనను ఉపసంహరిస్తూ, ఆయన ఎప్పుడు మరణించింది చెప్పలేదు. ఆయన జబ్బు ఏమిటో కూడా పేర్కొనలేదు.

దక్షిణాఫ్రికాకు టేబిల్ టెన్నిస్ పోటీలలో ప్రవేశం నిరాకరణ

భారత సమాఖ్య అధ్యక్షుడు రామానుజం వెల్లడి

కలకత్తా, జనవరి 16— ఇక్కడ వచ్చే నెల జరుగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో దక్షిణాఫ్రికా కాని, ఇజ్రాయెల్ కాని పాల్గొనే విషయంలో తమ సమాఖ్య ప్రభుత్వ విధానానికి కట్టుబడి వుంటుందని భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ టి. డి. రంగరామానుజం నేడు తెలియ చేశారు.

ఆ రెండు దేశాలు ఈ పోటీలో పాల్గొనే అవకాశాలు వున్నందున, ఆ విషయంపై వ్యాఖ్యానించవలసిందని కోరగా, అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య ఓటును నిలుపుకోవలసి వస్తే భారత సమాఖ్య పని చేస్తున్నా, ఈ పోటీకు ఆతిథ్యం ఇస్తున్న పక్షాన, తమ దేశం విధానానికి కట్టుబడి వుంటుందని శ్రీ రామానుజం పేర్కొన్నారు.

అందువల్ల భారత సమాఖ్యకూడా విధానాల పరిమితులకు లోబడే వ్యవహరిస్తుందని శ్రీ రామానుజం చెప్పారు.

ప్రపంచ పోటీల సందర్భంగా భారత ప్రభుత్వం తన వైఖరిని గురించి ఎవరన్నా సూచనప్రాయంగా తెలియచేసిందా అని అడుగగా నేను రేపు ఢిల్లీ వెళుతున్నాను అని మాత్రం శ్రీ రామానుజం జవాబు చెప్పారు. అంతకుమించి ఆయన ఈ విషయంలో ఏమీ వివరించలేదు

విదేశాంగ శాఖ ప్రతినిధి సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 16— ఫిబ్రవరి ఆరవ తేదీనుంచి కలకత్తాలో ప్రారంభంకానున్న ప్రపంచం టేబుల్ టెన్నిస్ పోటీలలో దక్షిణాఫ్రికాను అనుమతించడం జరగదని, ఇజ్రాయెల్ పాల్గొనబోదని పశ్చిమ బెంగాల్ క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పవుల్ల కాంతిఘోష్ నిన్న చేసిన ప్రకటనను విదేశాంగశాఖ ప్రతినిధి పూర్తిగా సమర్థించారు.

'అన్టైటింగ్ కమిటీ డిప్యూటీ చైర్మన్ హోదాలో శ్రీ ఘోష్ ఈ ప్రకటన చేశారని మేము భావిస్తున్నాము. భారత ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే శ్రీ ఘోష్ ప్రకటన వుంది' అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ పోటీలో ఇజ్రాయెల్ పాల్గొనకపోవడానికి గల కారణాలను విదేశాంగశాఖ ప్రతినిధికాని, శ్రీ ఘోష్ కాని, వివరించలేదు. ఇజ్రాయెల్ తన క్రీడాకారులకు వీసాలు నిమిత్తం దరఖాస్తు చేసిందా లేదా అన్న విషయం కూడా స్పష్టంగా తెలియడంలేదు.

ఇజ్రాయెల్ ప్రయత్నాలు

టెల్ అవీవ్, జనవరి 16— కలకత్తాలో వచ్చే నెలలో జరుగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే నిమిత్తం భారతదేశం అనుమతి పొందేందుకు అంతర్జాతీయ వర్గాల ద్వారా ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తున్నట్టు ఇజ్రాయెల్ క్రీడా వ్యవహారాల అధికారులు నేడు వెల్లడించారు.

పోటీలలో పాల్గొనవలసిందిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సంఘం ఇజ్రాయెల్‌కు ఆహ్వానం పంపింది అయితే, ఇజ్రాయెల్ క్రీడాకారులకు వీసాలు ఇవ్వడానికి ఇండియా నిరాకరించిందని వారు ఆరోపించారు

ఇండియా వైఖరికి నిరసన

కార్టిల్ వేర్స్, జనవరి 16— కలకత్తాలో జరుగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికాలను ఇండియా బహిష్కరించినందుకు అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య తన నిరసన తెలియజేసింది.

విదేశాలకు 20 తెలుగు సినిమాల విక్రయం

న్యూఢిల్లీ, జనవరి 16 — ఇక్కడ జరిగిన అఖిలభారత అంతర్జాతీయ తెలుగు చిత్రోత్సవం మార్కెట్ విభాగంలో ఆఫ్రికన్ దేశాలకు 20 తెలుగు సినిమాలను విక్రయించినట్టు దక్షిణ భారత తెలుగు చిత్ర నిర్మాతల గిల్డ్ ప్రెసిడెంట్ శ్రీ యు. విశ్వేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు.

అల్జీరియా, నైజీరియాలు ఎక్కువగా కొనుగోలుచేసినట్లు ఆయన తెలియజేశారు. వాటిలో అయిదు చిత్రాలు తాను నిర్మించినవి, దర్శకత్వం వహించినవి తలపని అన్నారు.

దాదాపుగా చిత్రాలను ప్రభుత్వాల ద్వారా అమ్మివేయడం జరిగిందని, నాలుగు సినిమాలను మొత్తం ఉత్తర ఆఫ్రికా అంతటా పంపిణీకి అల్జీరియాలోని ఒక ప్రయివేట్ సంస్థ కొనుగోలుచేసిందని శ్రీ విశ్వేశ్వరరావు తెలియజేశారు.

1947లో ఆంధ్రప్రదేశ్ 50 చిత్రాలను నిర్మించి రికార్డు నెలకొల్పిందని అన్నారు.

ఆంధ్రా అవార్డులలో వ్యాయపిర్జేతల బోర్డులో సభ్యుడైన శ్రీ విశ్వేశ్వరరావు దక్షిణాపాంతం ప్రతినిధిగా చిత్రోత్సవంలో పాల్గొన్నారు.

తమ చిత్రోత్సవం సందర్భంగా చిత్రాల మార్కెటింగ్ వివరాలలో ప్రభుత్వం శ్రద్ధవహించనందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

చిత్రోత్సవం ప్రారంభమైన అనంతరం మార్కెటింగ్ విభాగంలో మార్కెటింగ్‌కు సంబంధించిన అవకాశాలు తెలుసుకోవడానికి తాము ఇక్కడికి వచ్చినట్టు కొందరు విదేశీ ప్రతినిధులు తమతో అన్నారని ఆయన పేర్కొన్నారు.

విదేశాలలో చిత్రాల ఎంపికకు దక్షిణ భారత చిత్రాల ఎగుమతి మండలిని ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగిందని, ఈమండలి ఇతర ప్రాంతాలలో నిర్మించిన చిత్రాలతో కూడా వ్యాపారంచేయగలదని ఆయన వివరించారు

పరిశ్రమలో పరిపక్వత సంస్థలు వాటి ప్రయోజనాలకోసం వున్నందుకు శ్రీ విశ్వేశ్వరరావు విచారం వ్యక్తంచేశారు.

తెలుగు చిత్రాలలో నటించడానికి ఈజిప్షియన్ నటి మార్కెట్ అమీన్ ఆసక్తి కనపరిచారని కూడా ఆయన చెప్పారు.

ఆయన నిర్మించిన "తీర్పు" చిత్రాన్ని ఈ ఉత్సవంలో ప్రదర్శించారు.

పంజాబ్ విధాన సభలో గందరగోళం

గురువారంనాడు మూడుపర్యాయాలువాయిదా

చండీగఢ్, జనవరి 16— నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తరువాత పంజాబ్ విధాన సభలో గందరగోళం జరగడంతో మూడు పర్యాయాలు వాయిదా వేయవలసి వచ్చింది.

విధాన సభ ప్రస్తుతసమావేశాల నుంచి అకాలీదళ్ నాయకులు శ్రీ గురుదేవ్‌సింగ్ బాదల్‌ను బహిష్కరించగా, ఆయన సభ విడిచివెళ్ళడానికి నిరాకరించడంతో అల్లర్లు జరిగాయి

అయితే బహిష్కరించబడిన సభ్యుని చర్యలపట్ల ప్రతిపక్ష నాయకులు శ్రీ ప్రకాశ్‌సింగ్‌బాదల్ విచారం వ్యక్తంచేసిన తరువాత బహిష్కరణతీర్మానాన్ని సభవారు ఉపసంహరించారు. తరువాత సభా కార్యక్రమం కొనసాగింది.

మొత్తం 75 నిమిషాలపేపు సభను వాయిదావేశారు మొట్టమొదటసారి 15 నిమిషాలపేపు సభను వాయిదా వేశారు. రెండవ సారి. మూడవ సారి మాత్రం అరగంట వంతు సభను వాయిదావేశారు.

పెక్కు సభాహక్కుల తీర్మానాలపై స్పీకర్ రూలింగ్‌ను ప్రకటించిన తరువాత అకాలీదళ్ సభ్యులు నినాదాలుచేస్తూ, బల్లలు కొడుతూ సభలో అల్లరి చేయడం ప్రారంభించారు.

స్పీకర్ ఆదేశాలనుకూడా లెక్కపెట్టకుండా నినాదాలు కొనసాగించారు. ఈ కేకలమధ్య సభ ఇతర కార్యక్రమాన్ని చేపట్టవలసిన స్థితిలో వుంది. అప్పుడు స్పీకర్ లేచి అకాలీదళ్ సభ్యుడు శ్రీ గురుదేవ్‌సింగ్ బాదల్ తన ప్రవర్తనకు సభలో విచారం ప్రకటించాలని. లేకపోతే తీవ్ర చర్య గైకొనవలసి వస్తుందని హెచ్చరించారు.

శ్రీ బాదల్ విచారం వ్యక్తపరచనందున ఆ సభ్యుని విధానసభ ప్రస్తుత సమావేశం నుంచి బహిష్కరించారు.

మూడవ సారియం సభను వాయిదా చేసి, తిరిగి సమావేశపరచినప్పుడు కూడా శ్రీ గురుదేవ్‌సింగ్ బాదల్ తన సీటులో కూర్చునే వున్నారు

సభా నిబంధనలు పాటించి, సభనుంచి వెళ్ళిపోవలసిందిగా స్పీకర్ కోరారు

ఇంతలోనే ప్రతిపక్ష నాయకులు శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్, ఇతర అకాలీదళ్ సభ్యులు పాయింట్స్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి ప్రయత్నించారు.

పాయింట్స్ ఆఫ్ ఆర్డర్‌ను స్పీకర్ తోసిపుచ్చారు. శ్రీ బాదల్ సభవిడిచి వెళ్ళే వరకు తాను ఏమీ అనుమతించనని అన్నారు. అప్పటికీ శ్రీ బాదల్ వెళ్ళకపోతే మార్షల్‌ను స్పీకర్ పంపారు.

అయితే వెంటనే అకాలీదళ్ సభ్యులు లేచివెళ్ళి, శ్రీ బాదల్‌చుట్టు వలయాకారంలో గుమిగూడి రక్షణ ఇచ్చారు.

స్పీకర్ పదే పదే విజ్ఞప్తిచేసినప్పటికీ అకాలీదళ్ సభ్యులు తమ సీట్లలో కూర్చుండకపోవడంతో సభను వాయిదావేశారు.

సభ తిరిగి మూడవ పర్యాయం సమావేశమయినప్పుడు ప్రతిపక్ష నాయకులు శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్ సభ్యుని ప్రవర్తన పట్ల విచారం వ్యక్తపరచారు.

అంతకు పూర్వం సభవారు శ్రీ గురుదేవ్ సింగ్ బాదల్‌ను బహిష్కరిస్తూ ఆమోదించిన తీర్మానాన్ని ఉపసంహరించాలని కూడా శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్ విజ్ఞప్తి చేశారు.

అప్పుడు సభవారు ఆ తీర్మానాన్ని ఉపసంహరించారు

బీహార్ ఉద్యమం స్వభావంలో మార్పు

ఆచార్య వినోబా భావే అంచనాపై సర్వసేవా సంఘం సంయుక్త కార్యదర్శి వివరణ

నాగపూర్, జనవరి 16— బీహార్ ఆందోళన స్వభావంలో ఇప్పుడు మార్పు వచ్చినట్టు సర్వోదయ నాయకులు ఆచార్య వినోబా భావే అభిప్రాయ ఎలుతున్నారని. ఇందుకు కారణం బీహార్ ఆందోళనకు సంబంధించిన సమస్య వచ్చే ఎన్నికలలో తేలవలసిన పరిస్థితి ఏర్పడిందేనని సర్వసేవాసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ నరేంద్ర దూబే వెల్లడించారు.

శ్రీ దూబే నిన్న సాయంత్రం ఇక్కడి పత్రికలవారితో మాటాడుతూ, సర్వసేవా సంఘం కార్యకర్తలు ఎన్నికలలో పాల్గొనడాన్ని తాను ఎన్నడు అనుమతించనని ఆచార్య వినోబా భావే కలిసిన నెల 12 వ తేదీన స్పష్టపరచారని అన్నారు.

సర్వసేవాసంఘం కార్యకర్తలు ఎన్నికలలో పాల్గొనాలని కోరినప్పటికీ తాను సర్వసేవాసంఘంతో తగ్గితేళ్ళపులు చేసుకోవలసిన ఆచార్య వినోబా తెలియచేశారని అన్నారు

సర్వసేవాసంఘం వార్షిక మహాసభలు కలకత్తాలో వచ్చే మార్చి 11, 12, 13 తేదీలలో జరిగే నాటికి మొత్తం పరిస్థితి స్పష్టం కావలసిన ఆచార్య వినోబా ఆశిస్తున్నారని శ్రీ దూబే అన్నారు

బీహార్ ఉద్యమంపై ఆచార్య వినోబా భావే 'అభిప్రాయాలు ఆలోచనలు' అనే శీర్షికతో శ్రీ దూబే ఒక పుస్తకాన్ని ప్రచురించారు

బీహార్ లోహా ఆందోళనలో పాల్గొనవలసిన సర్వసేవాసంఘం కార్యకర్తలు, తమ వ్యక్తిగత హోదాలో పాల్గొనవచ్చునని, వారు సర్వసేవాసంఘం నుంచి నెల పుచ్చుకోవలసి ఆచార్య వినోబా భావే సూచించారని, సర్వసేవాసంఘంలో సమైక్యతా పరిరక్షణకు ఇదే సూచన చేయడం జరిగిందని శ్రీ దూబే వెల్లడించారు.

ఆచార్య వినోబా భావే జోక్యం చేసుకోనడంతో ఈ సమస్యపై వివాదాలు సమసిపోయాయి.

ఎన్నికలలో ప్రజల తీర్పు: శ్రీ జె. పి. వివరణ

బీహార్‌లో ప్రజల తీర్పుకోసం ఎన్నికలలో పాల్గొనడం తప్పనిసరి. తీర్పుకోవాలని ప్రధాని ఇందిరా గాంధీ ఇచ్చిన సవాలును తాను అంగీకరిస్తున్నానని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ దసరాదాద్ పట్టణంలో నిన్న బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు ఒక్కటి ఓటు కూడా ఇవ్వవలదని, పౌర, జనసంఘ్ సమితుల అభ్యర్థులనే గెలిపించాలని కోరారు

వచ్చే ఎన్నికలలో తాను ముఖాముఖి పోటీని కోరుకున్నానని అన్నారు.

అకాలీదళ్ పార్టీ కేంద్రాన్ని ఫిరాన్ చేయడం జరిగితుందని అన్నారు

వచ్చే రిపబ్లిక్ దినోత్సవంనాడు ప్రజాస్వామ్యాన్ని బహిష్కరించి ప్రజలు పోరాడవలసి అవసరమొస్తుందని అయన కోరారు

కార్లు, స్కూటరులు అమ్మకాలు ఇటీవల అధికమైనట్టు వారినుంచి 21 మోటారు వాహనాలను స్వాధీనం చేసికొన్నట్టు బెంగుళూరు సిటీ పోలీసు కమిషనర్ ప్రకటించారు.

పెట్రోలు దిగుమతి దేశాలకు 600 కోట్ల డాలర్లతో నిధి

అంతర్జాతీయ ద్రవ్యనిధి దేశాల ఆర్థికమంత్రుల అంగీకారం

వాషింగ్టన్, జనవరి 15— పెట్రోలును వెచ్చించి పెట్రోలు దిగుమతి చేసుకుంటున్న దేశాలకు సాయపడే నిమిత్తం 600 కోట్ల డాలర్లతో అంతరాతీయ ద్రవ్య నిధి పరిధిలోనే ఒక ప్రత్యేక నిధిని నెలకొల్పేందుకు ద్రవ్యనిధికి చెందిన ప్రముఖ ఆర్థిక మంత్రులు నేడు అంగీకారానికి వచ్చారు.

పశ్చిమాన దేశాల వడ్డీల చెల్లింపులలో సబ్సిడీ నిమిత్తం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

అవసరమయితే మరింత ఎక్కువగా ధన సహాయం చేసే ఏర్పాట్లకూడా వత్తిడిలో వున్నట్లు డెస్ హీత్ చెప్పారు.

రానున్న రెండేళ్ళ కాలంలో ప్రత్యేకంగా 2,500 కోట్ల డాలర్ల పెట్రోలు నిధి నెలకొల్పాలన్న అమెరికా ప్రతిపాదనను కూడా అంతర్జాతీయ ద్రవ్య నిధిలోని ప్రముఖ దేశాలు అంగీకరించాయి

పశ్చిమ దేశాలకు వడ్డీ [illegible] పరిస్థితులను [illegible] ఈ విషయమై ఒప్పందం [illegible] అయిన చెప్పారు.

నవంబరు 11న స్వతంత్ర దేశంగా అంగోలా అవతరణ

పనిజా (పోర్చుగల్) జనవరి 15— పోర్చుగల్ వలసలలో అతిపెద్ద సంపన్నమైన అంగోలా నవంబరు 11వ తేదీన స్వతంత్ర దేశంగా అవతరిస్తుంది. ఈ మేరకు నిడిక్కడ ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

అంగోలాకు స్వాతంత్ర్యం వచ్చే తేదీ నేటి ఉదయం ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్కో కౌండ్ ప్రకటించారు.

మూడు ఆఫ్రికన్ జాతీయ [illegible] రోజులపాటు చర్చల [illegible] ఈ విషయమై ఒప్పందం [illegible] అయిన చెప్పారు.

'దేశ ఆర్థిక పరిస్థితి బాగాలేదు': కాంగ్రెసు సంయుక్త సభలో ఫోర్డ్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 15— "దేశ పరిస్థితి బాగాలేదు" అని ప్రెసిడెంట్ ఫోర్డ్ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారిగా నేడు అమెరికా పరిస్థితిపై ప్రకటించారు.

అయితే, దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడిన దశలో ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడానికి ప్రణాళికలో అనేకగుణాలు చర్యలను నిర్వర్తించడానికి అవసరమైన పెట్రోలు పొదుపుకు తలపెట్టిన తన కార్యక్రమాలను ఆమోదించవలసిందిగా కాంగ్రెసుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తన ఆర్థిక విధానాన్ని స్థూలంగా వివరిస్తూ "ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి బదులు దేశ ప్రజలకు ఉద్యోగాలు చూపించడానికి చర్యలు గైకొనాలని అన్నారు.

"కొత్త శకంలో ఆవిర్భవించిన అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాలకు విశ్వాసాన్ని తిరిగి చేకూర్చుతుంది దేశ పరిస్థితి ఎంతో బాగాలేదు చెప్పకోరాలి.

1973-74 లో జాతీయాదాయం స్వల్పంగా పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 15— సార్వత్రప్రణాళికా కాలంలో (1961-76) వార్షికంగా జాతీయాదాయం పెరుగుదలకు నిర్ణయించిన ప్రణాళిక లక్ష్యం 5.7 శాతం కాగా సార్వత్ర ప్రణాళిక మొత్తంమీద జాతీయాదాయం పెరుగుదల సగటున కేవలం 2.8 శాతం మాత్రమే వున్నది

సార్వత్ర ప్రణాళిక కడపటి సంవత్సరం అయిన 1973-74కు జాతీయాదాయం త్వరితగతి అంచనాలను కేంద్ర గణాంక సంస్థ విడుదల చేసింది. 1960-61 స్థిరధర ప్రకారం 1972-73లో శాతం 1973-74లో జాతీయాదాయం కేవలం 3.1 శాతం మాత్రమే పెరిగినట్టు ఈ అంచనాలవల్ల తెలుస్తున్నది.

1961-61 స్థిరధర ప్రకారం 1973-74లో తలసరి ఆదాయం 340.1 రూపాయలు కాగా, జాతీయాదాయం 19,724 కోట్ల రూపాయలుగా అంచనా వేయడం జరిగింది.

1973-74 [illegible] తలసరి ఆదాయం [illegible] జరిగింది.

యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్

హైదరాబాద్, జనవరి 15— ఇటీవలే ఇటీవల తెలంగాణా ప్రాంతంలో ఉపాధ్యాయుల సమావేశాలపై ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ టీచర్స్

విశాఖజిల్లాలో రిగ్గులకు పది లక్షలు కేటాయింపు

1975-76 బడ్జెట్‌లో 45 లక్షల మిగులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జనవరి 16— విశాఖపట్నం జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం కల్పించే నిమిత్తం రిగ్గుల కార్యక్రమానికి జిల్లాపరిషత్తు పది లక్షల రూపాయలు కేటాయించింది.

విశాఖపట్నం జిల్లా పరిషత్తు నిన్న సమావేశమై 1975—76 బడ్జెటును ఆమోదించింది. ఈ బడ్జెట్‌లో ఆదాయం రెండు కోట్ల 74 లక్షల 12 వేల 180 రూపాయలు కాగా, ఖర్చు రెండుకోట్ల 19 లక్షల 14 వేల 410 రూపాయలుగా అంచనా వేశారు. అంటే మిగులు 45 లక్షల 57 వేల 770 రూపాయలు.

వివిధ శాఖల క్రింద ఈ క్రింది కేటాయింపులు జరిగాయి.

జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీలకు వెళ్ళే రోడ్ల నిర్మాణానికి నాలుగు లక్షలు. గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యాల కల్పనకు రిగ్గులకు పది లక్షలు, రక్షిత నీటి సరఫరా పథకాలకు 8 లక్షల 58 వేలు. మైనర్ ఇరిగేషన్ పథకాలకు ఆరు లక్షలు. త్రీ. పథకసంక్షేమ పథకాలకు36910 రూపాయలు. పెడ్యూల్ కులాల, జాతుల సంక్షేమ పథకాలకు లక్ష 10 వేల 730 రూపాయలు. ప్రైవేటు సెకండరీ పథకాలకు 21 150 రూపాయలు. అప్పర్ స్కూల్ భవనాల నిర్మాణానికి 150 వేలు. సాంఘిక సంక్షేమకార్యక్రమాలకు 4 లక్షల 88 వేలు. విశాఖ జిల్లాలో కనీస అవసరాల కార్యక్రమాలకు ఈ బడ్జెట్‌లో 38 లక్షల రూపాయలు కేటాయించారు.

రేవు కార్మికుల సమ్మె దృష్ట్యా విశాఖలో ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు

పోర్టు చైర్మన్ శ్రీ రావు వివరణ

విశాఖపట్నం, జనవరి 16— దేశంలో రేవు కార్మికులు సమ్మె దృష్ట్యా ఉత్పన్నం కాగల పరిస్థితిని ఎదుర్కొనడానికి విశాఖపట్నం రేవు అధికారులు ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు పూర్తిచేశారు.

పోర్టు చైర్మన్ శ్రీ వి. కె. రావు నిన్న ఇక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ రేవు కార్మికులు సమ్మెచేసిన పక్షంలో నౌకలరాకపోకలు, ఇతర కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

ఆహార వాణిజ్య సంస్థ కార్మికులు సమ్మెలో పాల్గొనడం దృష్ట్యా రేవులో పేడుకొని పోయిన 50 వేల టన్నుల ఆహార ధాన్యాలు, పప్పుల పిల్వలను అక్కడనుండి లరలి చ వచ్చునని ఆహార వాణిజ్య సంస్థ స్థానిక అధికారులు అభిప్రాయపడుతున్నారు.

రేవులో ప్రస్తుతం ఎరువులు తీసుకొని వచ్చిన ఒక నౌక వుంది. కొద్ది రోజులలో గోధుమలతో మరొక నౌక రాగలదని అనుకుంటున్నారు. సమ్మె జరిగిన పక్షంలో ఆ నౌక కూడా రాకపోవచ్చునని అధికారులు తెలియజేశారు.

నేటినుంచి విశాఖ రేవు కార్మికుల సమ్మె

నేడు రేవు కార్మికుల సెలవు కాబట్టి, విశాఖ రేవు కార్మికుల సమ్మె రేపటినుంచి ప్రారంభమౌతుంది. మద్రాసులో రెండు కార్మిక సమాఖ్యలమధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ సమ్మె రేవు ప్రారంభమౌతుంది. మిగతా దేశంలో రేవు కార్మికుల సమ్మె నేడు ప్రారంభమైంది.

రేవులో ప్రస్తుతం ఎర్రు నౌకలు వున్నాయి

ఇందిరా స్వర్ణ నగర్ నివాసులకు పట్టాలు

శ్రీ బత్తిన సుబ్బారావు హామీ

రాజమండ్రి, జనవరి 16— మొన్న సాయంత్రం ధవళేశ్వరంవద్ద లేబర్ కాలనీలో సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రసంగిస్తూ, ఇందిరా స్వర్ణ నగర్, సుబ్బారావు కాలనీ వాసులకు అవసరమైన సదుపాయాలు కల్పించగలమని వాగ్దానంచేశారు.

వేసవి సమీపించేలోగా మంచినీటి సదుపాయం కల్పించగలమని, పట్టాలు లభించే విధంగా ప్రయత్నించగలమని అయన వాగ్దానం చేశారు.

స్థానిక స్వర్ణకార సంఘం కార్యదర్శి చేమూరి అప్పలాచార్య మంత్రికివినతిపత్రం సమర్పిస్తూ ఇందిరా స్వర్ణన్‌గార్‌లో రెండు వందల కుటుంబాలు, సుబ్బారావు కాలనీలో 100 కుటుంబాలు అయిదు సంవత్సరాలుగా ఎట్టాలు లేకుండా నివశిస్తున్నాయని పేర్కొన్నారు. మంచినీటి సదుపాయం కూడా లోపించిందని అయన తెలియజేశారు.

విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ సమస్య

అనుమానాలకు తావులేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16— విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీకి వనరులను సర్వేచేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి డివిజన్లను ఏర్పాటుచేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పునరుద్ఘాటించారు.

శ్రీ వెంగళరావు నిన్న ఉదయం ఆకాశవాణి నిర్వహించిన ఇంటర్వ్యూ కార్యక్రమంలో జవాబు స్తూ, 1200 కోట్ల రూపాయల వ్యయంకాగల ఈ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ఎట్టి అనుమానాలకు తావులేదన్నారు.

మరి 18 నెలలలో ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలతో కూడిన ఒక పేదిక కేంద్ర ప్రభుత్వానికి అందుతుందని ఆయన వెల్లడించారు.

ఫ్యాక్టరీ విషయంలో ప్రస్తుతం అడుగుతున్న జాప్యానికి కారణం ఆర్థిక ఇబ్బందేనని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఎట్టణ ఆస్తులపై పరిమితి సమస్య వచ్చే ప్లాన్ మీటు సమావేశంలో రాగలదని చెప్పారు.

రైతు సంఘాల పటిష్టతకు కృషి

ఒంగోలు సభలో శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జనవరి 16— ప్రభుత్వం వ్యవసాయక దినుసులకు ధరలు నిర్ణయించినప్పటి పొగాకు కొనుగోలుకు కూడా ధర నిర్ణయించి క్వింటాలు 12 వందల రూపాయల వంతున విదేశీ కంపెనీలచేత కొనుగోలు చేయించవలెనని ప్రకాశం జిల్లా పొగాకు ఉత్పత్తిదార్లు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ఇటీవల ఇక్కడ జరిగిన పొగాకు రైతుల సభకు తొలుత రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, తరువాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నలమోతు చెంచురామానాయుడు అధ్యక్షతవహించారు.

సభలో శ్రీ ప్రగడ కోటయ్య మాట్లాడుతూ నేడు రైతులకు నిర్దిష్ట సంఘాలు లేవని ప్రభుత్వం కార్మికుల సమ్మెకు ఇచ్చిన ప్రాధాన్యత రైతు సంఘాలకు ఇవ్వటలేదన్నారు.

రైతుసంఘాలు తమ శక్తిని కొంతంతో ప్రభుత్వం గుర్తించునటుల చేయవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వం ధర నిర్ణయించుటలో పరిశ్రమ లాభనష్టాలు సుదీర్ఘకాలపు లెక్కలను గుణించి ధర నిర్ణయిస్తున్నదని, అల్లుగాక ఉత్పత్తి నాధారంచేసుకొని నిర్ణయించిన బాగుండునని శ్రీ కోటయ్య అన్నారు.

ఇంకను జిల్లాయందుగల తొమ్మిది తాలూకాలలను ప్రకాశజిల్లాలను కొన్ని గ్రామములయందలి ఎకరాలవారిగా భద్రుల దిగుబడి వివరాలను పూర్తిగా స్వీకరించి ముఖ్యమంత్రి వద్దకుమెళ్ళి విదేశ కంపెనీల సమక్షములో అదాయ వ్యయాలను చూపి కొనుగోలు రేట్లను పెంచవలెనని సలహా విచ్చారు.

ఇంకను పొగాకు పరిశ్రమ రైతులకే కాక, కొన్ని లక్షలమంది కార్మిక వర్గమును పోషించుచూ, ప్రభుత్వానికి అధిక ఆదాయం సంపాదిస్తున్నదని, ప్రభుత్వం ఈ సంబంధపట్ల అధిక అనక్తి కనబరచి రైతు నష్టపోకుండా ఉత్పత్తికగు ఖర్చులు వేసి ధర నిర్ణయించవలెనన్నారు.

తదుపరి స్థానికులైన శ్రీ కాడిపర్తి చక్రారెడ్డి మాట్లాడుతూ నేడు మార్కెట్టులోని సీగరెట్ల ధరలో వదవ వంతు కూడా ఉత్పత్తిచేయు రైతునకు గిట్టుబాటుకావడం లేదన్నారు.

సభలో శాసన సభ్యులు శ్రీ అరేటి కోటయ్య, దానవి ప్రకాశం మాట్లాడుతూ నేడు పొగాకు పంటకు రైతు అన్ని విధముల బలి అగుచున్నాడని. రైతు కన్నీరు కార్చుట దేశమునకు, రాష్ట్రమునకు శుభ సూచికము కాదనియు. రైతుకు న్యాయం కలిగించుటకు తమ పూర్తి మద్దతు లభింపచేస్తామన్నారు.

స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి. గుళ్ళపల్లి ఆదినారాయణ, ఆర్. వి. ఎస్. రావు, కాశీదాసు శంకరయ్య, కోర్పిపాడు సమితి అధ్యక్షులు శ్రీ మారెడ్డి రామచంద్రారెడ్డి జి. శేషారామయ్య మొదలగువారు మాట్లాడారు. గత సంవత్సరం పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడానికి హైదరాబాద్‌కు బస్సులపై రైతు యాత్ర ఏర్పాటు చేయడానికి, ముఖ్యమంత్రికి రైతుల తరపున ఒక విజ్ఞాపన పత్రం సమర్పించడానికి సభలో నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రముఖులలో ఒక సంఘాన్ని వారు నియమించారు. శ్రీయుయులు నలమోతు చెంచురామానాయుడు ప్రగడ కోటయ్య. గుళ్ళపల్లి ఆదినారాయణ ప్రభృతులు కమిటీ సభ్యులు. సభలో పరికొన్ని ముఖ్య తీర్మానాలను ఆమోదించారు.

శ్రీ పి. బసిరెడ్డి

హైదరాబాద్, జనవరి 16— రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఈ నెల 19 వ తేదీన రాజమండ్రి తాలూకాలోని నందరాడ గ్రామంవద్ద అరుణాస్టార్చ్, సాగో ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తారు.

రాష్ట్రంలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలు

లేపాక్షి సభలో సిల్క్ బోర్డు చైర్మన్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనంతపురం, జనవరి 16— రాయలసీమ పట్టు ఉత్పత్తిదార్ల మహాసభ అనంతపురం జిల్లా లేపాక్షి క్షేత్రంలో ఇటీవల జరిగింది. సభకు రాయలసీమ దెవలప్ మెంటు ప్లాంగ్ బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. నరసన్న అధ్యక్షత వహించారు. కేంద్ర సిల్కు బోర్డు అధ్యక్షులు శ్రీ యస్. మునిరాజు సభకు ప్రారంభించారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ మాత్యులు శ్రీ కె. వి. శేషవులు, చేనేతబోర్డు డైరక్టరు శ్రీ రాయచూరూర్ జిల్లా కలెక్టరు శ్రీ టి. వేదాంతం, పెక్కుమంది అధికారులు అనధికారులు సభకు హాజరైనారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యల్. వెంకటరమణప్ప స్వాగతం చెప్పారు.

కేంద్ర సిల్కు బోర్డు చైర్మన్ శ్రీ యస్. మునిరాజు పట్టు ఉత్పత్తిదార్ల సహకార పథకానికి, ఎడ్డుదారం తీసే యంత్రాలకి ప్రారంభోత్సవం చేస్తూ పట్టు పరిశ్రమ తన సొంత రాష్ట్రమైనందుకల్గుటకలో ముఖ్యంగా రాయలసీమకు అనుకూలి వున్న కోలారు, మైసూరు జిల్లాలలో బాగా వ్యాపించి వున్నదన్నారు.

ప్రపంచంలోని దేశాలలో చైనా, జపాను దేశాలు పట్టు ఉత్పత్తిలో చాలా అభివృద్ధి చెందాయని అన్నారు. ప్రసిద్ధిచెందినతసార్ సిల్కు ఉత్పత్తిలో చైనా అగ్రగామిగావుంటున్నారు.

కొరియా కూడా అధికంగా సిల్కు ఉత్పత్తి చేస్తున్నదని పట్టు ఉత్పత్తిలో భారతదేశం అయిదవ స్థానంలో వున్నదని. రాయలసీమ జిల్లాలలో ముఖ్యంగా అనంతపురంజిల్లాలో వాతావరణం సిల్కుఉత్పత్తికి అనుకూలంగా వున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పట్టు, చేనేత ఉత్పత్తికి స్థావరాలైన ధర్మవరం, పెద్దాపురంలోని రెండు కేంద్రాలకు కూడా సరిపోయేంత కూడా రాష్ట్రంలో పట్టు ఉత్పత్తి కావడంలేదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశ్రమను తగు విధంగా అభివృద్ధి చేసుకొని నిరుద్యోగ నిర్మూలనకు పూనుకోవచ్చునని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ నిర్మూలనకు పట్టు పరిశ్రమ బాగా ఉపయోగపడుతుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎందవస్త్ర ప్రణాళికలో పట్టు పరిశ్రమ ఉత్పత్తికి రు. 65 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగిందనని ఈ కేటాయింపు పట్టు పరిశ్రమ అభివృద్ధికి దోహదం అనేదిగా లేదన్నారు. ముఖ్యమంత్రి శ్రీ శేషవులు అధిక ప్రాధాన్యత నిచ్చి పట్టు పరిశ్రమను అభివృద్ధి పరచి ఆటు రైతులను ఇటు కార్మికులను ఆదుకోవాలన్నారు. ఇందుకు తగు విధంగా మాస్టర్ ప్లాన్ వేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర సిల్కు బోర్డు ఒక సాంకేతిక నిపుణునిని నియమిస్తుందని పరిశ్రమ అభివృద్ధికి సహాయపడగలదని చెప్పారు.

తసార్ సిల్కు మెరుగుపరుచుకి మంచి గిరాకి వున్నదని. తసార్ సిల్కు ఉత్పత్తికి నల్లమద్దిఆడవుల ఉత్పత్తులు ఎంతోఉపయోగపడగలవని, నల్లమద్దిచెట్లు మామూలుగా ఖమ్మం, వరంగల్లు మొదలగు అడవులలో విశేషంగా పెరుగుతున్నట్టు తెలుస్తున్నదని అన్నారు. గిరిజనుల అభ్యున్నతికై ఈ అడవులలో ఈ తసార్ సిల్కు ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధిలో వున్న ఆంధ్రప్రదేశ్‌లో పట్టు పరిశ్రమ ప్రాధాన్యత సంపాదించాలన్నారు.

ఇప్పుడు మల్బరీ తోటలను పెంచి పట్టు ఉత్పత్తి సాగిస్తున్న హిందూపురం, కదిరి తాలూకాలనుంచి చిత్తూరు జిల్లాలో [illegible] పనేదు నుంచి కోలారు జిల్లాల ప్రదేశమంతటా బాగా వ్యాపించడానికి ఇంకా ఎక్కువ అవకాశం కలదన్నారు. కేంద్ర సిల్కు బోర్డు తగు విధంగా సహాయపడగలదని శ్రీ మునిరాజు చెప్పారు.

మంత్రి శ్రీ కె.వి. శేషవులు పశుసంరక్షణ గురించి మాట్లాడుతూ ఈ సిల్కు పరిశ్రమ గురించి మైసూరు రాష్ట్రంలో పర్యటించి తెలుసుకొని వచ్చానన్నారు. అంతవరకు ఈ పట్టు పరిశ్రమ విషయం తనకు తెలియలేదన్నారు. గోల్కొండవద్ద 25 ఎకరాలలో మల్బరీ చెట్లు పెంచి పట్టు ఉత్పత్తి చేయుటకు పూనుకోవడం జరిగిందని, కాని విజయం సాధించడంలో లోపం జరిగిందన్నారు.

మైసూరు రాష్ట్రంలో ఎకరాకు 25 వేల రూపాయల లాభం తీస్తున్నట్టు తనకు తెలియచేశారని. కాని తాను నమ్మడం లేదని. అయితే మన రాష్ట్రంలో ఎకరాకు కనీసం పన వేలు ఆదాయం రాబట్టుకొనుటకు అవకాశం వున్నట్టు తాను గమనించానన్నారు.

కర్ణాటక రాష్ట్రంలో 2.5 లక్షల ఎకరాలలో ఈ పట్టు పరిశ్రమకు కావలసిన మల్బరీ సాగు చేస్తుండగా. మన రాష్ట్రంలో మూడు వేల ఎకరాలకు పరిమితం కావడం జరిగిందని. ఈ లోపాన్ని గమనించానన్నారు. ఒక్క కదిరి, హిందూపురం తాలూకాలలోనే రెండు వేల ఎకరాలలో సాగు అవుతున్నదన్నారు.

పండించిన రైతులు నేడుగా ఉత్పత్తి లాభం పొందేటట్లు చేయాలన్నారు మధ్య వర్తులు లాభాలు తన్నుకపోవడం కర్ణాటక రాష్ట్రంలో గమనించానన్నారు.

కకూన్లు ఉత్పత్తి చేసిన రైతులకు పట్టుదారం తీసే యంత్రాలు [illegible] దున ఇతర రాష్ట్రాలలో తెలుసుకొని గురించి [illegible] చేయడం [illegible] INDS [illegible] హిం [illegible]

లకు ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు.

కకనుంచి పట్టుదారం తీసే యంత్రాలు స్థాపించేవారికి సగంమొత్తం సబ్సిడీగా మంజూరుచేయవలసిన్నారు.

చక్కని వ్యవసాయంమీదనే ఆధారపడకూడదని. సిల్కు పరిశ్రమవంటి పరిశ్రమలను కూడా చేపట్టాలన్నారు. ఇంకనుంచి యువకులు ఉద్యోగులకై ఎగ్రాకడంవల్ల ప్రయోజనం లేదన్నారు. గృహపరిశ్రమగా పట్టుపరిశ్రమ బాగా పనికివస్తుందన్నారు. దానిలో యువకులు నిమగ్నం కావాలన్నారు సిల్కు పరిశ్రమకు మంచి భవిష్యత్తు వున్నదన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో 6 కోట్ల ఉన్ని ఉత్పత్తి అవుతున్నదని. అందులో ఒకకోటి కలువగా ఉన్నిమాత్రమే పనం ఉపయోగించుకుంటూ మిగతా ఉన్ని ఎగుమతి చేయడం జరుగుతున్నదని ఇకనుంచి ఉన్ని నూలు తీసే యంత్రాలను స్థాపించుకోవడం జరుగుతుందన్నారు.

ఇప్పుడు సాగు అవుతున్న 3 వేల ఎకరాలనుంచి రెండు మూడు రెట్లు సిల్కు పరిశ్రమకు అవసరమైన సాగు అధికం చేసుకోవాలన్నారు.

ఇక్కడనే పట్టుదారం తీసే రీలింగ్ యంత్రాలను అమర్చుకోవాలని మంత్రి సూచించారు.

శ్రీయుతులు కె.వి. రావు, మరి కొందరు ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. వి. నరసన్న రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు ఈ సిల్కు పరిశ్రమను గుర్తించి తగుపథంగా సహాయపడగలదని హామీ ఇచ్చారు.

తర్వాత ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే సిల్కు కకూన్లు, పట్టుదారం అమ్మకానికి వస్తున్నవారిని అందువల్ల ఎక్కువగా తయారుచేసే వ్యాపారులు అమ్మకంపన్నులు లేని కర్ణాటక రాష్ట్రంలో సిల్కు దారం కొనుగోలు చేస్తున్నారని, కర్ణాటకలో సిల్కు పరిశ్రమ పాత గ్రామోద్యోగానికి సంబంధించినదిగా వున్నదని, అదే రీతిగా ఆంధ్రప్రదేశ్‌లో అమ్మకంపన్ను లేకుండా చేయాలనికోరుతూ సభలో ఒక తీర్మానం ఆమోదించారు.

ఈ పట్టు పరిశ్రమలో తరిపీడుపొందే విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు యివ్వాలని విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం నేరాలు.

పట్టు పరిశ్రమకు చెందిన నవీన విజ్ఞానాన్ని విరివిగా ప్రచారము చేయాలని, రేడియోలోకూడా అనుభవజ్ఞులచేత మాట్లాడించాలని వారు సూచించారు

యంత్రాలకు విరివిగా సబ్సిడీ మొత్తాలిచ్చి అభివృద్ధి పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆరు లక్షలమంది కుష్ఠురోగులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, జనవరి 16—ఇండియాలో మొత్తం 25 లక్షల మంది కుష్ఠురోగులు కలరని, వీరిలో ఆరు లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌లోనే వున్నారని విశాఖ ప్రాంతీయ కుష్ఠురోగ నివారణ సంఘం జరిపిన సర్వేలో వెల్లడైనది.

రాష్ట్రంలో కుష్ఠురోగుల వివరంలో విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాలలో అగ్రస్థానంలో వున్నాయి. ఈ రెండు జిల్లాలలో ప్రతి వంద మందిలోను ఇద్దరు ఏదో ఒక విధమైన కుష్ఠువ్యాధితో బాధపడుతున్నారు.

దేశంలోని 25 లక్షల మందికి కుష్ఠురోగులలో ఎనిమిది లక్షల మందికి మాత్రమే చికిత్స జరుగుతున్నది. కుష్ఠు వ్యాధిని ఆదుపులో పెట్టడానికి ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నంజిలాలలో దాన్ని నివారించడానికి మరింత నిధులు కేటాయించవలసి వుంది. సౌకర్యాలు అవసరమని ఆ సర్వేలో వెల్లడైనది. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని కుష్ఠురోగులలో 25 శాతం అంటురోగులు కాగా. 75 శాతం మంది వ్యాధి అంటువ్యాధి కానిది కూడా ఈ సర్వేలో వెల్లడైనది.

శ్రీ సి. హెచ్. భగవంతరావు వితరణ

వేములవాడ, జనవరి 16— వేములవాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. భగవంతరావు తమ గ్రామమైన చిక్కవెల్లిలోని తమకుగల భూమిలోని 9 ఎకరాలమాగాణిని 11 ఎకరాల భక్కిని వెనుకబడిన వీధి ప్రజలకు దానంగా ఇచ్చారు. శ్రీ సి. హెచ్. భగవంతరావు భూ సంస్కరణల పరిమితి చట్టంలో విధించిన నిబంధనలలో వున్నారు. వారికి మొత్తం 60 ఎకరాలభూమి మాత్రమే కలదు. చట్టప్రకారంగా నిర్ణయించిన పరిమితికన్నా ఇంకా తక్కువ భూమినే వారి స్వంతంకొరకు ఉంచుకొన్నారు.

శ్రీ భగవంతరావు దానంచేసిన భూమిలో వీధి ప్రజలు సాగుచేసుకొని తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు.

కొత్తగూడెంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

కొత్తగూడెం, జనవరి 16—ఎనిమిదవ ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఇక్కడి కొత్తగూడెం గనుల అధికారుల సంఘం కార్యాలయ ఆవరణలో నిన్న సింగరేణి గనుల కంపెనీ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ డి. జి సహస్రబుధ ప్రారంభోత్సవం జరిపారు.

నికిందరాబాద్, ఖమ్మం, ముస్తగు ప్రాంతాలనుంచి క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు వచ్చారు. కార్యదర్శి శ్రీ జి. బాలకృష్ణ క్రీడాకారులను ముఖ్య అతిథికి పరిచయం చేశారు.

నిజామాబాదు న్యాయవాదుల సంఘం ఎన్నికలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాదు, జనవరి 16— స్థానిక బార్ అసోసియేషన్ వార్షిక సమావేశం ఇటీవల జరిగింది. ఇందులో 1975 సంవత్సరానికి కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎం గంగారెడ్డి. ఉపాధ్యక్షులు: శ్రీ అక్బర్ మొహియుద్దీన్ అన్సారి, కార్యదర్శి: శ్రీ జనపతిరావు దేశ్‌ముఖ్, సంయుక్త కార్యదర్శి శ్రీ విజయకుమార్ గుమాలేకర్, కోశాధికారి: శ్రీ సదానందర్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీ: శ్రీ జి శంకర్.

నిజామాబాదు జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల వార్షిక సభ ఇటీవల స్థానిక ఎన్. జి. ఓస్ హోమ్‌లో సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ వి. ఓదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది కార్యవర్గం 1975, 1976 (రెండు సంవత్సరములకై) ఎన్నుకొన్నారు.

గౌరవ అధ్యక్షులు: శ్రీ వై. రాజారాం. అధ్యక్షులు: శ్రీ వి. సాంబయ్య. సంయుక్త అధ్యక్షులు: శ్రీ ఎన్. గోపాల్. ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎమ్. ఎ సత్తార్, వి. రామయ్య. జె. మల్లయ్య. ఎం. ఎ రసూల్. ప్రధాన కార్యదర్శి: శ్రీ షేక్ హుసేన్. సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు సాయిలు. షేక్ మొహమూద్. టి నాయన్న. ఆర్గనైజింగ్ సెక్రటరీలు: శ్రీయుతులు వి. దాసల్లయ్య, మహమ్మద్ ఖాసిం. వి. ప్రధాన సాంస్కృతిక కార్యదర్శి: శ్రీ ఇ. నారాయణ ఎక్జిక్యూటివ్ కార్యదర్శులు: శ్రీయుతులు ఆర్. భగవాన్లు ఆర్. భగవంతం, చిన్నయ్య. కె. ధర్మయ్య. కోశాధికారి: శ్రీ కె. గంగారాం.

నిజామాబాద్ క్లబ్బు

స్థానిక క్లబ్బు వార్షిక సమావేశం ఇటీవల జరిగి, 1975 సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ బి. కె. పెంటయ్య—కలెక్టరు, ఉపాధ్యక్షులు: శ్రీ సి. రామస్వామి—పోలీసు సూపరింటెండెంటు, కార్యదర్శి: శ్రీ జలవంత్ రెడ్డి. సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి. కోశాధికారి: శ్రీ ఎస్. ఎస్. కుమార్‌శర్మ.

వచ్చే నెలలో విద్యా విషయిక మహాసభ

హైదరాబాద్, జనవరి 16—వచ్చే నెల మూడవ వారంలో విద్యా విషయిక మహాసభ జరపడానికి రాష్ట్ర టీచర్స్ యూనియన్ హైదరాబాదు జిల్లా శాఖ నిశ్చయించింది.

పిల్లల క్రమశిక్షణలో భారతదేశానికే అగ్రస్థానం

రాష్ట్ర మంత్రి డాక్టర్ దేవానందరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16— శతకదేశంలోని బాలలను ఇతర దేశాలలోని పిల్లలతో పోల్చిచూస్తే ఇక్కడి పిల్లలు భారీ కన్నా ఎక్కువ క్రమశిక్షణలోను, తట్టుబాట్లలోను, భయభక్తులలోను పుంటారన్న అభిప్రాయం కలుగుతుందని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి డాక్టర్ సి. హెచ్. దేవానందరావు ఈనెల 10 న ఇక్కడ జరిగిన బాలల సమావేశంలో తెలిపారు.

ఇక్కడికి వచ్చిన పశ్చిమబెంగాల్‌లోని లిటిల్ థియేటర్‌కు చెందిన 75 మంది బాలల పరివారంకోసం ఈనెల 10 వ ఇక్కడ టూరిజం శాఖ ఆవరణలో జరిగిన బాలల సమావేశానికి అయన అధ్యక్షత వహిస్తూ, కాను విదేశాలకు వెళ్ళినప్పుడు పిల్లల ప్రవర్తన వారి అభిరుచులను తెలుసుకునే అవకాశం కలిగిందని అన్నారు.

భావిభారత పౌరులుగాను దేశానికి మూలస్తంభాలుగాను రూపొందే పిల్లలకు మంచి శిక్షణఇచ్చి వారిని తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా వున్నదని డాక్టర్ దేవానందరావు చెప్పారు.

ఈ సందర్భంలో అయన పశ్చిమ బెంగాల్‌లోని లిటిల్ థియేటర్ చేస్తున్న కృషిని, సాధించిన ప్రగతిని ప్రస్తావించి సంస్థ నిర్వాహకులను ప్రస్తుతించారు.

వర్క్షాప్స్ లిటిల్ థియేటర్ గౌరవ కార్యదర్శి శ్రీ సమర్ భట్టి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

సాగర్ సమావేశం చర్చల సరళి

శ్రీ సి. వి. కె. రావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16— తరలు పెరిగి నిత్యావసర వస్తువులు దొరక్క ఒక వైపు ప్రజలు ఇబ్బంది పడుతుంటే మరొక వైపున కాంగ్రెసు నాయకులు, సాగర్ సమావేశంలో జయప్రకాశ్ ఉద్యమ ప్రతిపాదనను గురించి చర్చించడాన్ని శాసన సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు ఒక ప్రకటనలో విమర్శించారు.

జయప్రకాశ్ ప్రతి ఉద్యమాలు గురించి మాట్లాడడంకంటె సంస్థనుంచి అనర్హులవాదులను తొలగించి, క్రమశిక్షణతో పరిపాలనను ఇచ్చేందుకు అధికారం [illegible] కాంగ్రెసు ప్రయత్నం చేస్తే బాగుండేదని శ్రీ రావు పేర్కొన్నారు.

APSEB

ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్

టెండరు నోటీసు

నెం. SE/VTPS/F.NSHES 8.1/74-75 Dt 3.1.1975

దిగువ తెలియపర్చబడిన పనులకుగాను సీలుచేసిన టెండరు క్లాసు III మరియు అప్పై కంట్రాక్టర్ల నుంచి 15-2-75 తేదీ మ||. గం. 3.00 ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, సివిల్, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, విజయవాడచే వారి ఆఫీసునందు తీసుకోబడును. తిరిగి అదేరోజు సాయంత్రం గం. 4.00 లకు అప్పటికి హాజరు అయిన టెండరుదార్ల లేదా వారి అధికారయుత ప్రతినిధుల సమక్షములో తెరువబడును

వ. నెం.	పనియొక్క పేరు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	పూర్తి కాంటాక్టు చేయు కాలము	తరహా
1.	యన్. యస్. డామ్‌యొక్క అదాండెన్డ్ హెవి పెషినరి యార్డులో 100' × 40' సైజుగల 2 Nos. స్టోరేజీ షెడు నిర్మించుట	38.10	రు. 3 800/-	రు. 4 నెలలు	LS

టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు 5-2-75 తేదీలోపు ఈ ఆఫీసుకు చేరాలి. పైన పేర్కొన్న పనికి టెండరు షెడ



ఇంకను తగ్గింపు ధరలు వారము రోజులు పాడిగించటమైనది





శ్రీవాణి

శనివారం, జనవరి 18

విజయవాడ

ఉ॥ 7.15 సంగీత శిక్షణ. 7.20 వార్తా వ్యాఖ్య. 7.45 రంగస్థలి 8.20 ఎడోధం. 8.30 పాలపిల్లి మ॥11.4. చిత్రరంగాలి. 12.40 కార్మికుల కార్యక్రమం. 1.20 లలిత సంగీతం. 1.30 కల్పలత. 2.10 శృంగార శేషాద్రులు: వీణ. సా॥ 5.20 హైదరాబాదు వార్తలు. 6.20 లలిత సంగీతం. 6.30 నారన్. 7.15 వంటసీమలు. 7.40 నేడ్య సమాచారం. 7.45 వార్తావాహిని. 8.00 యువవాణి. 8.30 లలిత సంగీతం. 9.15 నాటిక. 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం: ఎం.డి. రామనాథన్: గ్రామ్రం.

హైదరాబాద్-ఎ

ఉ॥ 7.00 ఆంధ్ర సమ్మేళనం. 7.15 సంగీత శిక్షణ. 7.30 చిత్రగీతం. 7.45 సంగీత మధుర. 8.30 కె శేషాబాయి. మ॥ 12.25 చిరాయు సంగీతం 1.10 చిత్రగీతం 1.30 శేషాబాయి. 2.10 లలిత సంగీతం. 2.30 బాలానందం. సా॥ 5.30 మెందిరీ స్కూల్ టీచర్లకు. 5.45 లలిత సంగీతం. 6.30 గ్రామసీమలు. 6.5 మాటా మంచి. 7.15 ఈ వారకిలి. 7.45 వార్తావాహిని. 8.00 మధుర కోరిన పాటలు. 8.45 వార్తా వ్యాఖ్యానం. 9.15 నాటిక.

మద్రాసు-ఎ

ఉ॥ 7.35 టి ఎస్. కృష్ణన్: వయోలిన్. 7.45 చిత్రగానం. 8.00 ఎస్.వి. వెంకట్రామన్. 9.15 చింతనైతులి: చిత్రగానం. మ॥ 12.02 గుడువాయూర్: రాజం రంగోపాల్. 1.00 సి.ఆర్. రంగనాథన్: వేణువు. 1.30 చిత్రగానం. 3.00 ఎం.ఎస్. పద్మ: వీణ. పాల్ఘాట్ హరిహరన్: మృదంగం. 6.05 చిత్రగానం. 7.00 చిత్రగానం. 8.00 సిలోన్ నాటిక. 8.30 తవాల్ పెట్టి 8.45 ఇళ్ళకై.

విపణి వీధి

బంగారం, వెండి ధరలు

బొంబాయి, జనవరి 16—

బంగారం స్టాండర్డ్	638.00
వెండి (.999)	1105.00
" (.916)	1085.00

మద్రాసు, జనవరి 16—

వెండి బార్	1113.00
" సర్గ్రాడుల	11.40

బియ్యం

విజయవాడ, జనవరి 13—

సంబడ్ల (సాలవి)	320.00
అమ్మకపు "	250.00

అపరాలు

మినుములు క్వింటాల్	178.00
పెసలు	187.00
సెనగలు	260.00
కందులు	193.00
ధనియాలు	312.50

నూనెలు

కొబ్బరినూనె డబ్బా	202.00
నువ్వులనూనె (పది కిలోలు)	80.00
వేరుసెనగ నూనె	800.00

5 వారం

విజయవాడ 'ఇష్టాగోష్ఠి' సభలో... ప్రముఖుల ప్రశంసలు...

ప్రజాజీవితానికి అతి దగ్గరగావున్న అత్యుత్తమ చిత్రం!...



*రాజబాబు ఈ చిత్రంలో జీవించాడు! జీవితాన్ని ప్రతిబింబించాడు!!

*ఇది 'డైరెక్టర్' చిత్రం! దర్శకుని ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది!!

*సత్యనారాయణ తన నటనా ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారు!

*మంచికథ, మంచినటన గల మంచి చిత్రాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని మరోసారి ఋజువైంది!

THARAKARAMA

రాజబాబు సమర్పించు బాబ అండ్ బాబ ప్రొడక్షన్స్

ఎవరికివారే యమునాతీరే!

ఆంధ్రకిశోర్ కుమార్ కిషోర్ (తారకరామ) నిజెడ్ నవ భారత్ పైబ్లాగ్: శ్రీతారకరామ

స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం దాసరి నారాయణరావు

సంగీతం డి. కుమార్‌జీ శ్రీరాజ్

నిర్మాణం: బిడ్డ శ్రీహరిరావు

తాను సృష్టించే సాహిత్యం, సంగీతం, శిల్పం, చిత్రం కలకాలం ప్రజల మనసులో నిలిచి వెలుగొందాలని ప్రతి కళాకారుడు కలలు కంటాడు..... ఆ కల ఫలించడం అనేది వారి లక్ష్యశుద్ధిపైన, చిత్తశుద్ధిపైన ఆధారపడివుంటుంది.

ఈ దృష్టితో అర్థంచేసుకుని విలువ కడితే ఇరవై రెండేళ్ల నాడు వినోదావారు సృష్టించిన కళాత్మక చలన చిత్రం [illegible] ఈ నాటికీ ప్రేక్షక హృదయాకాశాలలో ధ్రువ తారయై జగజ్జేగీయమానంగా వెలుగొందుతున్నదంటే – అందుకు ఆ కళాఖండాన్ని సృష్టించిన నలుగురు మహనీయుల ప్రతిభ, వారు పడిన శ్రమ, చూపిన శ్రద్ధ కారణం. సాహితీ బ్రహ్మ [illegible] సంగీత స్రష్ట [illegible] దర్శకాచార్య [illegible] – ఈ ముగ్గురి శక్తి సామర్థ్యాలను కళాత్మకంగా సమ్మేళనం చేసిన ప్రతిభాశాలి [illegible] గారు. వినోదా సంస్థలో కేవలం వ్యాపార రీత్యా భాగస్థులు మాత్రమే కాదు, [illegible] రూప కల్పనలో అహోరాత్రులు కృషి చేసిన భాగస్వాములు నిర్మాత అన్న పదానికి నిజమైన అర్థం ఇట్టివారికే చెల్లుతుంది. ఈ నలుగురు ఈ నాడు కీర్తిశేషులే అయినా వారు ఈ చిత్రంద్వారా సదా ఆంధ్ర ప్రేక్షక హృదయాలలో చిరంజీవులై వెలుగొందుతారని మా ప్రగాఢ విశ్వాసం. వారే కాదు [illegible] సంగీతానికి ఊపిరిపోసిన గాయకులు [illegible] గారు, ఆయా పాత్రలు నిర్వహించిన [illegible] మొదలయిన కళాకారులు కాలగర్భంలో కలిసిపోయినా మనకు చిరస్మరణీయులు. ఆ పెద్దలందరికీ మా జోహారులు. ఈ చిత్రవిజయంలో భాగస్వాములైన నటీనటులకు సాంకేతిక నిపుణులకు మా హృదయపూర్వక శుభాభినందనలు.

ఈ చిత్రం ఈ నాడు కూడా అఖండ విజయం సాధించి 5 [illegible] పండుగ జరుపుకోవడం భారత చలనచిత్ర చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టం. ఇది మరిన్ని సంవత్సరాలకు కూడా ఇంతటి ప్రజాదరణ పొందగలదని మా ప్రగాఢ విశ్వాసం.

అన్నపూర్ణా ఎంటర్‌ప్రైజెస్

కె.వి. సుబ్బారావు, అన్నపూర్ణా మూవీ సర్క్యూట్

ANNAPURNA

Vijayawada-10. Editor : Narla Venkateswara Rao